PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

సాధన అమ్మా
ఆదర్శమైన & సువాసనగల
ఆయుర్వేదిక్
హేర్ ఆయిల్
సాధన ఔషధాలయ - ఢాకా

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

తప్పకచూడండి!
యం.యస్.రెడ్డి సమర్పించు
సుందరంమూవీస్
ఊరికిఉపకారి

ధరయం *** విజయవాడ సోమవారం 18-12 1972 Regd. H No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 25 , 6 పుటలు వెల 16 పైసలు ఎక్స్‌ప్రెస్ 2 పైసలు మొత్తం 18 పైసలు

"ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం విధిగా ఏర్పడి తీరాలి"

జై ఆంధ్ర నినాదాల మధ్య విజయవాడ సభ ఏకగ్రీవ తీర్మానం

92 మంది కాంగ్రెస్ లెజిస్లేటర్లు, 80 శాతం పరిషత్ అధ్యక్షులు హాజరు

బేషరతుగా సమైక్యాంధ్రప్రదేశ్ కు విముఖత

నిర్ణయం శిరసావహిస్తామని ఆంధ్ర ఎం.పిలతంతి

విజయవాడ, డిసెంబరు 17 —

నేక్కడ జరిగిన ఆంధ్రప్రాంతం కాంగ్రెస్ శాసనసభ్యుల సమావేశంలో ప్రత్యేకాంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేసితీరాలని కోరుతూ ఏకగ్రీవంగా ఒక తీర్మానం ఆ[illegible]దించారు ఈసమావేశానికి హాజరైన 9 మంది మంత్రులు శాసనసభ్యులు. జిల్లా పరిషత్, సమితుల అధ్యక్షుల అభిప్రాయాలను మన్నించి చేసిన అనంతరం ఈ తీర్మానం ఆమోదింపబడింది.

బేషరతుగా సమైక్య ఆంధ్రప్రదేశ్ కొనసాగాలనే తీర్మానాన్ని సభవారు తిరస్కరించారు.

[illegible] పరిస్థితులలో వేర్పాటు ఒక్కటే [illegible] మార్గమని సమావేశం తీర్మానం [illegible] ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించే [illegible] తీసుకొన్నదని ఇద్దరు [illegible] సమావేశం జరుగుతున్న భవనం [illegible] వచ్చి ప్రకటించారు.

[illegible] ప్రజలు వినగానే అక్కడ చేరిన [illegible] హర్షధ్వానాలు చేస్తూ, దిక్కులు [illegible] మోగేట్టు "జై ఆంధ్ర" నినాదాలు [illegible]

[illegible] సమావేశానికి ఆంధ్ర ప్రాంతానికి [illegible] 141 మంది కాంగ్రెస్ శాసనసభ్యు[illegible] 73 మంది, [illegible] మండలిసభ్యు[illegible] 19 మంది హాజరైనారు. నలుగురు [illegible] ఇండిపెండెంట్ సభ్యులుకూడా సమావేశానికి [illegible]నారు.

నలుగురు శాసనసభ్యులు, నలుగురు మండలి సభ్యులు, దాదాపు ఆంధ్రప్రాంతం పార్లమెంట్ సభ్యులు అందరూ విజయవాడ సభ [illegible] యానికి కట్టుబడి ఉండగలమని తంతి [illegible] తెలియచేశారు.

[illegible] జిల్లా పరిషత్తుల అధ్యక్షులు 10మంది, [illegible] సమితుల అధ్యక్షులలో 80 [illegible]శం, నలుగురు ఇండిపెండెంటు శాసన సభ్యులు కూడా సమావేశానికి హాజరైనారని [illegible]న్నారు తెలియజేశాయి.

తీర్మానాన్ని శ్రీ సుబ్బారెడ్డి చదవగానే సమావేశంలోని వారి కరతాళధ్వనులతో హాలు మారుమ్రోగి పోయింది. సభవారు ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించినట్లు ముక్తకంఠంతో ప్రకటించారు. ఒకరి వొకరు కౌగలించుకొన్నారు. మంత్రులను వెళ్ళి అభినందించారు. ఉద్యమంలో ముందునుంచి పాల్గొంటున్న శాసనసభ్యులు శ్రీయుతులు పసంత నాగేశ్వరరావు ప్రభృతులను పైకెత్తి వేశారు. సమావేశకర్త శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావును, శ్రీ కలపాల సూర్యప్రకాశరావును అభినందించారు. అంతవరకు బయట ఎంతో ఆతృతగా వున్న జనం కొంత మంది లోపలికి జొరబడి సుబ్బారెడ్డి ప్రభృతులను పూలమాలలతో ముంచెత్తారు. శ్రీ సుబ్బారెడ్డి తదితర మంత్రులు మేడ మీదకు వెళ్లినప్పుడు ప్రక్క భవనాల మీద నుంచి జనం పూలవర్షం కురిపించారు. జై ఆంధ్ర నినాదాలతో విజయవాడ వియత్తంగా మారుమ్రోగి పోయింది. శ్రీ సుబ్బారెడ్డి స్వహస్తంతో కాంగ్రెసు కార్యాలయంపై జై ఆంధ్ర జెండాను ప్రతిష్టించినప్పుడు రోడ్ల మీద గుమికూడిన ఆశేష జనసందోహం పులకించి పోయింది. కొందరు సంతోషముతో నృత్యం చేయడం కూడ కన్పించింది.

తీర్మానం

సమావేశం ఆమోదించిన తీర్మానం పూర్తి పాఠం ఇది:

"ఆంధ్ర ప్రాంతం జిల్లాల కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆంధ్ర ప్రాంతం పార్లమెంటు సభ్యులు అందరూ ఇంతవరకు పట్టుదలతో వుండి మాతో సహకరించి ప్రజల కోర్కె ఆమోదం కోసం కృషి చేశారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం వారు కూడా పార్లమెంటులో కృషి చేయవలసిందిగా సమావేశం విజ్ఞప్తి చేస్తోంది.

ఈ తీర్మానాన్ని గురించి ఉపముఖ్యమంత్రి శ్రీ సుబ్బారెడ్డి స్వయంగా మైక్‌లో బయట చేరి వున్న దాదాపు లక్ష మంది ప్రజలకు విన్పించినప్పుడు ప్రజలలో చెల్లివిరిసిన సంతోష సంరంభాన్ని చూసి తీరవలసిందే.

సమావేశంలో ప్రసంగించిన ఒకరిద్దరు బేరసారాలు జరగాలని సూచించారని, దానికి మిగిలిన వారంతా ఉద్రేకపడి తీవ్రంగా ఖండించారని తెలిసింది. సాయంకాలం 4 గంటలకు టీ త్రాగడానికి నాయకులు ఆంధ్రరత్న భవనం పైకి వచ్చినప్పుడు క్రింద వున్న జనం జై జై ఆంధ్ర నినాదాలు చేశారు. శ్రీ బి. వి. ప్రభృతులు వారికి అభివాదం చేసి రెండు చేతులు దూరంగా వుంచి తాము చేయబోయే ఫలానా విధంగా వుంటుందనే సూచన ఇచ్చారు.

శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగం

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సమావేశం చివరలో మాట్లాడుతూ ఫిబ్రవరి ఆఖరులోపల ప్రత్యేక రాష్ట్రం ఏర్పడుతుందని కొంతమంది జ్యోతిష్కులు చెబుతున్నారని ,తెలుగు సంవత్సరాదిలోపల ఏర్పడుతుందని మరి కొందరు చెబుతున్నారని అన్నారు. ఏది ఏమయినా జ్యోతిష్కులు చెప్పింది జరిగే లోపలే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడుతుందని ఆయన హర్షధ్వానాల మధ్య ప్రకటించారు.

ఉపముఖ్యమంత్రి ప్రసంగిస్తూ: "కొంత మంది ప్రజా ప్రతినిధులు కొన్ని కారణాలవల్ల రాలేకపోయారు. మరికొంతమంది ఏ కారణాల వల్ల రాలేకపోతున్నారో నేను చెప్పలేక పోతున్నాను. అలా రాలేని వారు కూడా మన నిర్ణయాన్ని అనుసరించగలరని నిశ్చయిస్తున్నాను. తెలంగాణా ప్రత్యేక బడ్జెట్టు ప్రాంతీయ సంఘం ముల్కీ నిబంధనలు రద్దు చేయాలని మేము కోరుతున్నాము.

శ్రీ వసంత నాగేశ్వరరావు

శ్రీ వసంతనాగేశ్వరరావు ప్రసంగిస్తూ "నరసింహారావు కంపెనీ చేసిన గారడీలకు లొంగకుండా ఇంతమంది శాసనసభ్యులు వచ్చినందుకు సంతోషం. ఇప్పుడు బేరసారాలు లేవు. సుబ్బారెడ్డి, కాకాని గార్లు నాయకత్వం క్రింద మనం నడవాలి. శాసనసభలో ప్రతిపక్షంగా వ్యవహరించి రాష్ట్రం సాధించుకొందాం అన్నారు.

శ్రీ కందుల వోబులరెడ్డి మాట్లాడుతూ ఈ ఉద్యమం చరిత్రాత్మకం అన్నారు. విజయవాడ కృష్ణాజిల్లాకు కేంద్ర స్థానం. ఇక్కడ కాంగ్రెస్ జెండా అవతరించింది.

ప్రజలు పట్టుదలలో ఉన్నారు. ప్రధాన మంత్రికి పరిస్థితులు సరిగ్గా తెలియవు. కొందరు ఆమెను పెడదారిన పెడుతున్నారు. పరిస్థితులు తెలిస్తే ఆమె వైఖరి మారుతుంది అని ఆయన అన్నారు. మనకు తెలంగాణావారికి సయోధ్యలేదు. తెలుగువారికి రెండు రాష్ట్రాలు కావాలని 1969లోనే నేను చెప్పాను అని కూడా ఆయన ప్రకటించారు.

గొట్టిపాటి వ్యాఖ్య

గొట్టిపాటి బ్రహ్మయ్య మాట్లాడుతూ 16 సంవత్సరాల తరువాత ఆంధ్ర అనే మాట తెలంగాణావారికి విషంగా తోచింది. ఫజల్‌ఆలీ కమిషన్ ఆంధ్ర తెలంగాణా వారు 10 ఏళ్ళ తరువాత కలుసుకుంటే మంచిదని

(మిగతా 2 వ పేజీలో)

"విజయవాడ సమావేశ కర్తల తంత్రం"

ముఖ్యమంత్రి వ్యాఖ్య

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, డిసెంబరు 17: విజయవాడలో జరిగిన సమావేశ వార్తలు తాము చూచినప్పుడు సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు వ్యతిరేకంగా తమకేమీ నిరూపితం కాలేదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు యివాళ రాత్రి ఆనంద నిలయములో పత్రికా ప్రతినిధులు కలిసి విజయవాడ సభను గూర్చి అడిగినప్పుడు చెప్పారు.

శాసనసభా కాంగ్రెస్ పక్షంలోని అధిక సంఖ్యాకులు సమైక్యతకే అంకితమైవున్నారని తాము ధృఢ నిశ్చయంతో వున్నామని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. శాసనసభ్యులు, యితరులు కలిసి వున్నచోట వారి అభిప్రాయ సారమిది అని చేసిన ప్రకటనవల్ల ఎంతమంది శాసన సభ్యులు ప్రత్యేక ఆంధ్రను కోరుతున్నారో యిదమిత్థమని చెప్పే పరిస్థితి లేదని కూడా ముఖ్యమంత్రి తెలిపారు. సభవారి అభిప్రాయంగా ప్రకటించినది సమావేశ కర్తల తంత్రంగా కనిపిస్తోంది గాని వేరు కాదని కూడా ముఖ్యమంత్రి వివరించారు తనకు తెలిసినంతవరకు ఆ సభకు హాజరైన 18 మంది సభ్యులలో పది మంది తమ వద్దకు వచ్చి విశాలాంధ్ర ప్రమాణాలు చేసినవారేనని ఆయన చెప్పారు.

భ్రమర కీటక న్యాయం వారికి వర్తించిందేమో అన్న మాటకు ముఖ్యమంత్రి "భ్రమరమూ లేదు, కీటకమూలేదు" అని అన్నారు.

ముఖ్యమంత్రి ప్రక్కనే వున్నటువంటి శాసనసభ కాంగ్రెస్ పక్ష కార్యదర్శి శ్రీ మజ్జి తులసీదాస్ విజయవాడ సభకు హాజరైన కాంగ్రెస్ పక్ష సభ్యులు తమకు వచ్చిన వార్త ప్రకారం శాసన సభ్యులు 58 మాత్రమే నన్నారు. అందులో ఎనమండుగురు మంత్రులని, శ్రీకృష్ణమూర్తినాయుడు శాసనమండలి సభ్యుడని ఆయన అన్నారు.

తెలంగాణా ప్రజాసమితి అభినందన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 17 : తమ ప్రాంతం ప్రజల అభిమానానుసారం మంత్రి వర్గంనుంచి రాజీనామాలు ఇస్తూ 9 మంది ఆంధ్ర మంత్రులు తీసుకున్న చర్యకు తెలంగాణా ప్రజాసమితి హర్షం వ్యక్తం చేసింది. తెలంగాణా మంత్రులు కూడా ఇదే రీతిన వ్యవహరించవలసినదిగా హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ నిజజనకు ఉభయ ప్రాంతాలలోను అమలు చేయడానికి సమిష్టి కార్యక్రమాన్ని రూపొందించేందుకు నాగార్జునసాగర్ మధ్య జరిగే ఆంధ్ర— తెలంగాణా నాయకుల సమిష్టి సమావేశానికి హాజరు కావడానికి తెలంగాణా ప్రజాసమితి నాయకులు అంగీకరించారు.



ఆంధ్రప్రాంతం కాంగ్రెస్ శాసనసభ్యులకు స్వాగతం చబుతున్న కృష్ణా జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు.

ఉపముఖ్యమంత్రి సహా 8 మంది ఆంధ్ర మంత్రుల రాజీనామా: ముఖ్యమంత్రికి తంతి

9 మంది మంత్రులపై చర్య సమస్య

శాసనసభా కాంగ్రెస్ పక్షం పరిశీలన : ముఖ్యమంత్రి పి. వి. వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 17: మంత్రుల రాజీనామాలు తమకు ఇంకా అందలేదని, అందినమీదట తామేదయినా చెప్పే స్థితిలో ఉంటామని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తొమ్మిదిమంది ఆంధ్ర మంత్రుల రాజీనామా గురించి ఇవాళ ఆనందనిలయంలో పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ముఖ్యమంత్రి చిరునామాకు కాంగ్రెస్ అధ్యక్షుని ద్వారా వారు పంపిన రాజీనామాలు తమకు ఇంకా రాలేదని మరొక ప్రశ్నకు బదులుగా ఆయన చెప్పారు. మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు రాజీనామా నీమలులునదని అడుగగా, కొంచెం హోల్డిపెట్టండి అని ఆయన అన్నారు.

గవర్నరును మీరు ఇవాళ చూచిన కారణం ఏమి అన్న ప్రశ్నకు "ఆయనను నేను కలుసుకోవడం మీకు అభ్యంతరమా" అని ఆయన ఎదురు ప్రశ్న వేశారు. అభ్యంతరం కాదు, మాకు చెప్పేది ఏమన్న ఉందేమోనని సూచించగా, గవర్నరును అప్పుడప్పుడు కలవడం తమకు మామూలని ఆయన అన్నారు.

ఉపముఖ్యమంత్రి రాజధానికి వచ్చి రాజీనామాలు ముఖ్యమంత్రికి ఇస్తారని వచ్చిన వార్త గురించి అడుగగా, ముఖ్యమంత్రి అప్పుడే ఆయన చేతికి అందివ్వబడిన ఒక వార్తాసంస్థ తెలిపిన వార్తను బట్టి తంతి ద్వారానే అవి వస్తున్నాయని చెబుతున్నారన్నారు.

శాసనసభా కాంగ్రెసు పక్షం నాయకుని ఆదేశానికి విరుద్ధంగా విజయవాడలో కాంగ్రెసు శాసనసభ్యులు తమ అధికార ముద్ర లేకుండా కాంగ్రెసు సభ పెట్టిన తొమ్మిదుగురు కాంగ్రెసు మంత్రులపైన ఏ విధమైన చర్య తీసుకుంటారని ముఖ్యమంత్రిని

(మిగతా 2 వ పేజీలో)

రాజీనామా తంతి పూర్తి పాటం

మంత్రుల రాజీనామా తంతి పూర్తి పాటం ఇది: "ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలిలో మంత్రి పదవికి రాజీనామా ఇస్తున్నాను. దయచేసి నా రాజీనామాను మీరు ఆమోదించండి. ధ్రువీకరణ లేఖ తరువాత వస్తోంది.

విద్యార్థి నాయకుని అభినందనలు

ఆంధ్ర మంత్రులు శాసన సభ్యులు నిజ్జతలో కూడిన నిర్ణయం తీసుకొన్నందుకు విద్యార్థి నాయకుడు శ్రీ వి. టి. ఎం. ప్రసాద్ వారికి అభినందనలు తెలియజేశారు.

మంత్రుల రాజీనామాలు ముఖ్యమంత్రికి చేరిక

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, డిశంబరు 17 : ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి సహా 8 మంది ఆంధ్ర మంత్రులు రాజీనామాలు నేటి రాత్రి ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావుకు అందాయి.

ప్రధాని నుంచి వివరణలకై భాట్టం, మండలి ఢిల్లీ యాత్ర

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, డిశంబరు 17: ఆంధ్ర ప్రాంతం మంత్రులు సర్వశ్రీ భాట్టం శ్రీరామమూర్తి, మండలి వెంకటకృష్ణారావు, లుకలాపు లక్ష్మణదాసు, అనగాని భగవంతరావు, కిలారి గోపాలనాయుడు, శ్రీమతి భవనం జయప్రద ఇవాళ సాయంత్రం చిన్నానీటి తరపో మంత్రి శ్రీ గోపాలనాయుడు నివాసములో సమావేశమయ్యారు.

ముల్కీ నిబంధనలనుండి జూనియర్ ఇంజనీర్లు, సివిల్ అసిస్టెంట్ సర్జన్ల మినహాయింపు, తెలంగాణా ప్రాంతీయ సంఘం కాలపరిమితి గురించి, ప్రధానమంత్రి తదితర కేంద్ర నాయకులనుంచి వివరణలు పొందేందుకుగాను రేపు మంత్రులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ మండలి వెంకటకృష్ణారావులను ఢిల్లీ పంపాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. అవసరమైతే మిగిలిన మంత్రులు కూడా తరవాత ఢిల్లీ వెళ్లగలరని భావించబడుతున్నది.

వస్తున్నారు!
డిశంబరు 22
విడుదల!
VEEKAY

ప॥ గో॥ జిల్లా

ఆంధ్ర మహాసభలు

తణుకులో,
నవంబరు 20 బుధవారం

అధ్యక్షులు:
శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు

ప్రతినిధుల సభ: ఉ. 10 గం. లగాయతు మ. 1 గంట; పూరేగింపు: మధ్యాహ్నం గం. 3 లకు; బహిరంగ సభ: సాయంత్రం గం. 6 లకు. ఆంధ్రరాష్ట్ర సిద్ధిని కోరే ప్రతి ఒక్కరు ప్రతినిధిగా రు. 1—00 రుసుమును చెల్లించి పాల్గొన ప్రార్థన. బహిరంగ సభ, పూరేగింపులలో వేలాదిగా పాల్గొన ప్రార్థన.

ఆహ్వాన సంఘము

అమిత

మంచి సీరియల్సు, కథలు, విజ్ఞాన తమలతో ఈ మాసపత్రిక జనవరిలో విడుదల. అన్నిచోట్ల దొరుకును కావాలి.

అమిత, ఏలూరు-2, (ఆంధ్ర)

తమిళనాడు రాఫిల్ డ్రా ఫలితములు

50 వ డ్రా — సవరణ

తేది 13—12—72 గల ఆంధ్రపత్రిక 2 వ పేజీ 7 & 8 కాలములలో ప్రచురణ పరిమరించబడినది. అందులో ఈ క్రింది సవరణలను గుర్తించి దయచేసి గోరడమైనది :—

గ్రూపు	బహుమతి స్వభావము	ప్రకటితబడిన నంబర్	సరియైన నంబర్
JT	3 వ బహుమతి	001635	011635
JU	3 వ బహుమతి	445195	445165

డైరెక్టర్ ఆఫ్ తమిళనాడు రాఫిల్

పేట్ అమ్మకము

తణుకులోని స్టేటు ట్రాన్సపోర్టు హౌస్ డిపో (Depot) మద్రాసు—2 వద్ద గల వనికి రాని పాతబడిన విభాగములు బ్యాటరీలు, టైర్లు & ట్యూబులు, ఉపయోగింపబడిన ఇంజను ఆయిల్, బ్యారెల్ వగైరాలను చంద్రమణి & కంపెనీ, మద్రాసు—1 వారిచే తేది 23—12—72 నాడు ఉ. 10 గంటలకు బహిరంగవేలములో విక్రయింపబడును. (ఫోన్: 21276)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సువర్ణ (15:15:15 ఎరువులను సప్లయి చేయుటకు టెండర్లు

22 మెట్రిక్ టన్నుల సువర్ణ (15:15:15) ఫార్ అనకాపల్లికి సప్లయి చేయుటకు గాను సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. వదరు టెండర్లు భాయపర్చినట్లు తెలియపర్చిన 15 రోజులలో ఎరువులను సరఫరా చేయవలయును. వదరు టెండర్లు తేది 28—12—72 సాయంత్రం 5 గంటలలోగా ఆఫీసువకు చేరవలయును. వదరు టెండర్లు ఆ రోజునే సాయంత్రం 5 గంటల తర్వాత దిగువ సంతకము చేయబడిన వారిచేగాని లేక వారిచేత అనుమతింపబడిన వారిచేగాని వదరు టెండర్లు తెరువబడును.

(సం) ఎస్. ఎం. జుబాంద్దీన్,
జిల్లాఅటవీ శాఖాధికారి,
కాకి ప్రాజెక్టు డివిజన్,
అనకాపల్లి.

ఎన్. జి. ఒ. ల సంఘాధ్యక్షుడు ఐ. బి. రామకృష్ణారావు బర్తరఫ్?

—సమ్మె నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17: రాష్ట్ర ఎన్. జి. ఒ. ల సంఘ అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావును ఉద్యోగంనుండి బర్తరఫ్ చేస్తూ ప్రభుత్వంఉత్తర్వు జారీ చేయవున్నట్లు తెలుస్తోంది.

శ్రీ రామకృష్ణారావు సహకార శాఖలో సబ్—రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా ఆయన రాష్ట్ర ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షులుగా వున్నారు.

శ్రీ రామకృష్ణారావు ఇటీవల చేసిన కొన్ని ప్రకటనల ఆధారంగా ప్రభుత్వం ఈ చర్య తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. శ్రీ రామకృష్ణారావు ప్రస్తుతం విజయవాడలో వున్నారు.

ఇక్కడ వున్న రాష్ట్ర ఎన్. జి. ఒ. ల సంఘం శ్రీ రామకృష్ణారావు బర్తరఫ్ వార్తను ధ్రువీకరించలేకపోయినప్పటికీ, ప్రభుత్వ ఉత్తర్వు శనివారం రేపటిలో ఆయనకు అందజేయబడగలదనీ, అధికార ప్రకటన వెలువడగలదనీ తెలుస్తోంది. ప్రభుత్వం మరికొందరు ఎన్. జి. ఒ. లు, ఉద్యోగ సంఘాల నాయకులు జారీచేసిన పత్రికా ప్రకటనలను కూడా ఇప్పుడు పరిశీలిస్తున్నది. పరిశీలన అనంతరం మరి కొందరిపైన కూడా చర్యలు తీసుకోగలదని తెలుస్తోంది.

తెలంగాణా ఉద్యోగుల సంఘ కార్యనిర్వాహకులపై కూడా అదేయత్నం ఇలాంటి చర్యను తీసుకోగలదని తెలుస్తోంది.

ఆర్డినెన్సు

ప్రభుత్వోద్యోగులు సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం ఆర్డినెన్సు జారీ చేయగలదని ఇక్కడ రూఢిగా తెలుస్తోంది.

ఆంధ్రప్రాంత ఉద్యోగులు గత పదకొండు రోజులుగా ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా సమ్మెచేస్తున్న దృష్ట్యా ప్రభుత్వం ఈ నిర్ణయం చేసినట్లు తెలుస్తోంది.

రాజాజీకి అస్వస్థత

మద్రాసు, డిసెంబరు 17: "యురేమియా" (రక్తములో మూత్రము కలిసే వ్యాధి)కి చికిత్స నిమిత్తం శ్రీ సి. రాజగోపాలాచారిని నేటి ఉదయం ఇక్కడ జనరల్ ఆసుపత్రిలో చేర్చారు.

94 సంవత్సరాల వయస్సుగల శ్రీ రాజగోపాలాచారి కొన్ని వారాలుగా అస్వస్థులుగా వున్నారు. శ్రీ రాజగోపాలాచారి కొద్ది రోజులు మాత్రమేఆసుపత్రిలోవుండవచ్చునని,అందోళన చెందవలసిన అవసరంలేదని ఆసుపత్రివర్గాల ద్వారా తెలుస్తోంది. వృద్ధాప్యంవల్ల ఈ వ్యాధి సంభవిస్తుందని వారన్నారు.

గవర్నర్‌తో ముఖ్యమంత్రి

హైదరాబాద్, డిసెంబరు 17: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఇవాళ ఉదయం 10—30 గంటలకు రాజభవన్‌లో గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌ని కలుసుకున్నారు.

వారిద్దరు దాదాపు అరగంటసేపు సంభాషణలు చేశారు.

మంత్రిపదవులకోసం ఎం. ఎల్. ఏ. ల కుమ్ములాట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 17: ఒక వంక విజయవాడ సభల వార్తలు రాజధానీ నగరానికి వార్తాసంస్థల ద్వారా అందుతూ ఆసక్తి దాయకంగా ఉంటూ ఉండగా, మరోక వంక రాజధానినగరంలో ఉన్న ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు శాసనసభ్యులు ముఖ్యమంత్రి నివాసమైన ఆనందనిలయానికి తీర్థ క్షేత్రంగా ప్రాదున్నంచి, రాత్రి ప్రొద్దుపోయేవరకు దర్శిస్తూనే ఉన్నారు. మంత్రుల రాజీనామా వార్త అందినదా అని కొందరు ఉత్సుకతను చూపిస్తూ ఉండగా, ఆ రాజీనామాల ఆమోదం తరువాత తమ భవిష్యత్తును గూర్చి భాగ్య చక్రాలు తిరగవేసుకొంటూ రేపు తమకు పట్టనున్న సిరిని గూర్చి తలపోసుకుంటూ, హడావిడిగా ఆనంద నిలయంలో లోపలకు, బయటకు తిరుగుతూ వచ్చారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును మంత్రులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, శ్రీ లుకరాపు లక్ష్మణదాసు, శ్రీ మండలి వెంకటకృష్ణారావు, శ్రీమతి బి. జయప్రద, శ్రీ అంజయ్య, శ్రీ ప్రభాకరరెడ్డి, శ్రీ పోతుగీరావారి, శ్రీ వెంగళరావు ప్రభృతులు కలుసుకున్నారు. కొందరు తెలంగాణా మంత్రులు ప్రాంతీయ సంఘ తీర్మానంలోని 14 నివారణల సాధనకు ఢిల్లీ వెళ్లబోతున్నారన్న వార్తలు విని మంత్రివర్గంలోని కొందరు ఆంధ్ర మంత్రులు తాము అడిగిన నివారణల కోసం తాముకూడా ఢిల్లీ వెడితే బాగుంటుందా అని తమలో తాము సంప్రదింపులు జరుపుకున్నారు. తాము ఢిల్లీ వెళ్లే విషయం రేపుగాని తేలదని మంత్రి శ్రీ అంజయ్య అన్నారు. మంత్రి శ్రీ రాజారాం, మంత్రి శ్రీ మదన్‌మోహన్, ఇదివరకే ఢిల్లీ వెళ్లారు. ప్రాంతీయ సంఘ అధ్యక్షులు శ్రీ కోదాటి రాజమల్లు ఇవాళ ఢిల్లీ వెళ్లారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును ఇవేళ ఆనంద నిలయంలో మాజీమంత్రి శ్రీ మేకా రంగయ్యప్పారావు, శాసనమండలి సభ్యుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి, శాసన సభ్యురాలు శ్రీమతి సరోజినీ ఆనందబాయ్, శాసనసభ్యురాలు శ్రీమతి విజయరామారావు, శాసనసభ్యురాలు కుమారి రత్నాబాయ్, శాసనసభ్యురాలు శ్రీమతి దెందులూరి భానుతిలకం, మాజీమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు, శ్రీ ఉండవల్లి సత్యనారాయణమూర్తి, శ్రీ డి. కృష్ణమోహన్, శ్రీ బత్తుల మల్లిఖార్జునరావు ఎం. ఎల్. ఏ., శ్రీ హరిబాబు, శ్రీ పి. శేషావతారం, శ్రీ ఎస్. పి. నాగిరెడ్డి, శ్రీ లేనవ సీతారామయ్య, శ్రీ ఏరాసు అయ్యప్పరెడ్డి, శ్రీ విజయశిఖామణి, శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డి, శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య, శ్రీ మజ్జి తులసీదాస్, శ్రీ చెలికాని వెంకటకుమారకృష్ణారావు, శ్రీ పెంటకోటకవెంకటరమణ, శ్రీ ద్వారపూడి సత్యనారాయణరెడ్డి, శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీ వీరాంజనేయశర్మ, శ్రీ చేబ్రోలు హనుమయ్య, శ్రీ హెచ్. సత్యనారాయణ, శ్రీ అమరనాథరెడ్డి, ప్రభృతులు కలుసుకున్నారు.

మచిలీపట్నం మునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈ మునిసిపాలిటీలో రు. 33,706 అ విలువగల తారురోడ్డు పనులు మొదలగునవి చేయుటకు వమోదు కాబడిన కాంట్రాక్టర్ల నుండి శీలువేసిన టెండర్లు కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు లేక వారివల్ల అధికారము పొందిన వారిచే 4—1—73వ తేదీన 3—00 గంటలకు మునిసిపల్ ఆఫీసులో స్వీకరించబడును.

రాబడిన టెండర్లు అదేరోజు సా. 3-30 గంటలకు హాజరుగానున్న టెండరు దార్ల సమక్షమున మునిసిపల్ ఆఫీసులో తెరువబడును.

టెండరు ఫారము పని 1 కి రు. 3-00 చొప్పున మునిసిపల్ ఖజానాలో చెల్లించి 3—1—73 వ తేదీలోపల మునిసిపల్ ఇంజనీరుగారి కార్యాలయమునుండి పొందవచ్చును. పనుల వివరములను ఆఫీసు పని చేయు వేళలలో ఇంజనీరుగారి ఆఫీసునుండి పొందవచ్చును.

రాబడిన టెండర్లను ఏ కారణము ఉదహరించకయే ఆమోదించుటకు, లేక నిరాకరించుటకు పురపాలక సంఘము వారికి, కాంట్రాక్టు కమిటీ వారికి అధికారము కలదు.

(సం) యం భాస్కరరావు,
కమీషనర్ & స్పెషల్ ఆఫీసరు.

విజయవాడలో కాంగ్రెస్ లెజిస్లేటర్ల సభా వివరాలు

(1వ పేజీ తరువాయి)

లప్పుడు సూచించారు. కాని మనమే తొందరపడి వారితో కలిసిపోయాము. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఉభయులు విడిపోవడం మంచిది. రాజీనామా ఇచ్చిన మంత్రుల నిర్ణయాలను మనం అందరం అనుసరించడం అవసరం.

ఆంధ్ర ప్రాంత శాసనసభ్యులందరు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవడం అవసరమని నేను భావిస్తున్నాను.

ఎం. ఎల్. సి. శ్రీ ఒకిశయ్య మాట్లాడుతూ: ప్రస్తుత పరిస్థితులలో సర్దుబాటులకు అవకాశం లేనే లేదని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా కాకుండా తెలంగాణాకు మాత్రమే ముఖ్యమంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఆయన నాయకత్వం ఇక మనకు అవసరం. ఏ మాత్రం ఆలస్యం లేకుండా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం తీర్మానం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చింతమనేని భావయ్యచౌదరి మాట్లాడుతూతెలంగాణాకు ప్రత్యేకపార్టీద్వారాఆంధ్ర తెలంగాణా ప్రజలు ఇదివరకే దీపిపోయారు. జై ఆంధ్ర ఒక్కటే ప్రస్తుత పరిస్థితిలో పరిష్కార మార్గం. అందుకు అనుగుణంగా ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అవమానాలు భరించలేము

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ, కొంతమంది సభ్యులు బస్సుందం 1974 వరకు అమలు జరగాలని కోరుతున్నట్లుగా ఉన్నదని అన్నట్లు తెలిసింది. తెలంగాణావారు చేసే అవమానాలను మనం భరించలేం. ప్రత్యేక రాష్ట్రం మినహా మరో మార్గంలేదు. ముఖ్యమంత్రి అనేకవిధాల ప్రయత్నం పెట్టి శాసనసభ్యులను రాయడం శోచనీయం అని శ్రీ ప్రభాకరరావు పేర్కొన్నారు.

శ్రీ పీటర్ పాల్

శ్రీ పీటర్‌పాల్ తన ప్రసంగంలో ఇలా చెప్పినట్లు తెలిసింది: "కాంగ్రెసుపార్టీ ప్రజల ఉద్యమాన్ని అణచివేస్తోంది. ముఖ్యమంత్రి ఒక్కరుగా వ్యవహరిస్తుంటే మనం వూరుకున్నాము. ప్రధానిని ముఖ్యమంత్రి నమ్మించి ద్రోహం చేశారు. రాజీనామా చేసిన 9 మంది మంత్రులు, పౌరులు ప్రభుత్వాన్ని విజయవాడనుంచి నడిపించాలి. ప్రధానికి మనం కనువిప్పు కలిగించాలి. 1974 వరకు కూడా ఆగలేము.

శ్రీ వీరప్ప అనంతపురం ఇలా మాట్లాడినట్లు తెలిసింది:

"ఈ విజయవాడకు ప్రత్యేక చరిత్ర ఉన్నది. ఉద్యమానికి నాంది జరిగింది".

శ్రీ ఒక్కనేని భాస్కరరావు

శ్రీ ఒక్కనేని భాస్కరరావు మాట్లాడుతూ అవమానాలు సహించాము. ప్రత్యేక రాష్ట్రం ఒక్కటే మన నినాదం కావాలి. ప్రధాని పట్ల మనకు వ్యతిరేకత లేదు. అయితే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడితేనే ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని మనం బలపరచగలం అన్నట్లు తెలిసింది.

శ్రీ పంతం పద్మనాభం

శ్రీ పంతం పద్మనాభం మాట్లాడుతూ కొందరు పెద్దలు వెనక్కు పోవాలనుకుంటున్నారని కాని మనం ముందుకు పోవాలని చెప్పినట్లు తెలియవచ్చింది. షరతులతో పనిలేదు. ప్రత్యేక ఆంధ్రరాష్ట్రమే మన నినాదం అని కూడా ఆయన అన్నారు.

శ్రీ కాసు వెంగళరెడ్డి

శ్రీ కాసు వెంగళరెడ్డి ప్రసంగిస్తూ ఇలా అన్నట్లు తెలిసింది: "ఇప్పటికే ఆలస్యమయింది. కాంగ్రెసు వెనకపడింది. ప్రత్యేక రాష్ట్రం తప్ప వేరే గత్యంతరంలేదు. ప్రజలు ఆందోళన చేస్తున్నారు. ప్రతిపక్షాలు ముందుకుపోతున్నాయి. మనం వెనకపడకూడదు. ఆలస్యం పనికిరాదు. మనంకూడా ముందుకు పోవాలి".

ప్రజాభీష్టం ప్రకారం నడవాలి

శ్రీ కలిదిండి నరసింహరాజు ప్రసంగిస్తూ ఇలా చెప్పినట్లు తెలియవచ్చింది: "శ్రీ బత్తిన సుబ్బారావు మాదిరిగా మిగతా 8 మంది కూడా ఇప్పుడే రాజీనామా చేసి వంపించాలి. మేము ప్రత్యేక రాష్ట్రం కోసం తీర్మానం చేస్తామంటేనే ప్రజలు మమ్మల్ని ఇక్కడకు రానిచ్చారు. ఇది భూస్వాముల ఉద్యమంకాదు. ప్రజలు కోరుతున్నట్లు ప్రజా ప్రతినిధులు నడవాలి. ఆంధ్రరాష్ట్రమే మన కోరిక. అదే మన ధ్యేయం. ముఖ్యమంత్రి అందర్నీ మోసం చేశారు. ప్రధానిని కూడా మోసం చేస్తున్నారు. ప్రధాని ఆంధ్ర మంత్రులకు అయిదు నిముషాల వ్యవధి ఇచ్చారంటే ఆమెకు ఆంధ్రుల పట్ల గల గౌరవం ఏమిటో తేలిపోయింది. మనం ఒక గంట ఆలస్యం చేసిన ప్రమాదం సంభవిస్తుంది" అని ఆయన హెచ్చరించారు.

శ్రీ గద్దె రత్తయ్య

శ్రీ గద్దె రత్తయ్య ఇలా ప్రసంగించినట్లు తెలియవచ్చింది: "మన ముఖ్యమంత్రి బస్సందాన్ని అతిక్రమించారు. 1977 వరకూ రక్షణలు ఉండాలని ఆయన మార్చించారు. విచ్ఛిత్తి అయితే మనకే నష్టం. మనకు పౌరుషం. ఆత్మగౌరవం ప్రధానం.

శ్రీ చల్లా సుబ్బారాయుడు

శ్రీ చల్లా సుబ్బారాయుడు తమ ప్రసంగంలో ఈ కింది విషయాలు చెప్పినట్లు విశ్వసనీయంగా తెలిసింది: "నా మాటలు శ్రద్ధగా వినండి. భాషారాష్ట్ర ప్రతిపాదన మన మనం చేశాము. హైదరాబాద్‌కు మజిలీ అని శ్రీ ప్రకాశంగారన్నారు. తెలంగాణా ఉద్యమం సమయంలో మెజారిటీ ఉన్న శ్రీ బ్రహ్మానందరెడ్డి సమైక్యం కోసం పదవి వదులుకున్నారు. తెలంగాణావారు రక్షణలు వాస్తవంగా ఉండాలంటే, తెలంగాణా రాష్ట్రం కోరడం అన్నమాటే. తెలంగాణావారి చర్యల వల్లనే ఈవాడు నిన్నటిపావచ్చింది.

విభజనవల్ల మద్రాసులో మనం ఏమి పోగొట్టాం? ఇదివరకు అంగీకరించిన 1974 వరకు మనం ఎందుకు ఆగరాదు? విచ్ఛిత్తిని మనం ఎందుకు కోరాలి? 1974 వరకు ఆగవలసి వుంటిది".

శ్రీ గోళ్ల సత్యనారాయణ

శ్రీ గోళ్ల సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ పెద్దమనుష్యుల ఒప్పందాన్ని ఇందిరాగాంధి ప్రోసిరాజప్పందువల్ల ఆ ఒప్పందంలో ఇక లేనట్లేకదా అన్నారు. క్రమక నాయకులు గుర్తించకపోతే కాంగ్రెసు సోతుందన్నారు. 9 మంది మంత్రులు కార్యక్రమం విడ్చి లుంచి ఇవ్వాలని ఆయన కోరారు. ఇవాళ నిర్ణయం చేయకపోతే రేపు ఇండ్లకు వెళ్లలేము. గ్రామాలలో స్త్రీలుకూడా రాష్ట్రం కావాలంటున్నారు" అని ఆయన చెప్పారు.

శ్రీ రామస్వామిరెడ్డి

శ్రీ రామస్వామిరెడ్డి తమ ప్రసంగంలో తెలంగాణా ఉద్యమంలో గోడలమీద ఏవో వ్రాశారో మీకు జ్ఞాపకం లేదా అని పద వాటిని హెచ్చరించారు. ఆ అవమానాలు చాలవా. విడిపోవడమే తప్ప మనకు వేరు గత్యంతరం లేదు" అని చిత్తూరు పరిషత్ చైర్మన్ అయిన శ్రీ రెడ్డి స్పష్టం చేశారు.

శ్రీ సాగి సీతారామరాజు

విశాఖజిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ సాగి సీతారామరాజు "ఇంకోమాట మనకు లేదు" అని అన్నారు.

శ్రీ యాళ్ల సూర్యనారాయణమూర్తి మంత్రులు ఈ క్షణం రాజీనామా చేసి ఉద్యమానికి నాయకత్వం వహించి రాష్ట్రాన్ని సాధించాలని చెప్పారు.

కర్నూలుకు చెందిన శ్రీ సుబ్బారెడ్డి తమ జిల్లా అంతా ఏకగ్రీవంగా ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నదన్నారు.

శ్రీ కృష్ణమూర్తినాయుడు మాట్లాడుతూ, ప్రత్యేక రాష్ట్రం ఒక్కటే మార్గమని చెప్పినట్లు తెలిసింది.

శ్రీ కటారి సత్యనారాయణరావు, 1974 వరకూ ఆగే వీలులేదన్నారు. ఏకగ్రీవముగా ప్రత్యేక రాష్ట్రం కోసం తీర్మానించాలి అన్నారు.

శ్రీమతి సావిత్రి

ప్రత్యేక రాష్ట్రం నినాదం ఇంటికి వెళ్లేది లేదని శాసనసభ్యురాలు శ్రీమతి సావిత్రి (శ్రీకాకుళం) తెలిసింది.

శ్రీమతి కమలాదేవి

శాసనసభ్యురాలు శ్రీమతి కమలాదేవి (తూర్పు గోదావరి జిల్లా) మాట్లాడుతూ స్త్రీలు అవమానాలను సహించలేరు. స్త్రీల గౌరవించడానికి అయినా ప్రత్యేక రాష్ట్రం కోసం తీర్మానించాలి అన్నారు.

శ్రీ పి. వెంకటరావు

శ్రీ పి. వెంకటరావు మాట్లాడుతూ ఆత్మ గౌరవం కోసం మనం ఉద్యమాన్ని నడిపించి రాష్ట్రాన్ని సాధించుకోవాలన్నారు.

శ్రీ కొమ్మారెడ్డి

పార్లమెంటు సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి శ్రీ సూర్యనారాయణ తమ ప్రసంగంలో ఆంధ్రలోని 12 జిల్లాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నారు. తిరుగులేదు అని అన్నారు.

శ్రీ బత్తిన సుబ్బారావు

ప్రజలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతున్నారు. ఇంకేది చేసినా ప్రజలు విశ్వసించకుండా ఏకగ్రీవముగా ప్రత్యేక రాష్ట్రం కోసం తీర్మానం చేయాలి అని శ్రీ బత్తిన సుబ్బారావు ప్రకటించారు.

ప్రత్యేక రాష్ట్రమే మనకు శరణ్యమని శ్రీ గెంట్యాల సూర్యనారాయణ అన్నారు.

మొత్తము 30 మంది శాసనసభ్యులు, ముగ్గురు మంత్రులు ఈ సమావేశంలో మాట్లాడారు. సమావేశం దాదాపు అయిదు గంటల సేపు జరిగింది. ఆ తరువాత తమ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. సుబ్బారెడ్డి పత్రికా విలేకరులకు కబురు పంపించి పత్రికాగోష్ఠి ఏర్పాటు చేశారు.

ఈ సమావేశం రహస్యంగా జరిగింది. పత్రికా విలేకరులను రానివ్వలేదు.

ఉపముఖ్యమంత్రి శ్రీ పి. వి. సుబ్బారెడ్డి ఈ సమావేశంలో మాట్లాడుతూ, తాము హైదరాబాద్‌వెళ్లగానే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తామని ప్రకటించారు.

ప్రత్యేక రాష్ట్రమే మనకు శరణ్యమని శ్రీ గెంట్యాల సూర్యనారాయణ అన్నారు.

మొత్తము 30 మంది శాసనసభ్యులు, ముగ్గురు మంత్రులు ఈ సమావేశంలో మాట్లాడారు. సమావేశం దాదాపు అయిదు గంటల సేపు జరిగింది. ఆ తరువాత తమ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. సుబ్బారెడ్డి పత్రికా విలేకరులకు కబురు పంపించి పత్రికాగోష్ఠి ఏర్పాటు చేశారు.

ఈ సమావేశం రహస్యంగా జరిగింది. పత్రికా విలేకరులను రానివ్వలేదు.

ఉపముఖ్యమంత్రి శ్రీ పి. వి. సుబ్బారెడ్డి ఈ సమావేశంలో మాట్లాడుతూ, తాము హైదరాబాద్‌వెళ్లగానేముఖ్యమంత్రిపదవికి రాజీనామా పత్రాలు సమర్పించగలమని ప్రకటించారు.

ఈ సమావేశంలో పాల్గొన్నవారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర స్థాపనకు సుముఖతను వెల్లడించారని తెలుస్తున్నది.

ప్రజల కేకలు

సభా మందిరానికి బయట చేరి వేలకొద్దిమంది, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోరుతూ తీర్మానం చేయకపోతే సమావేశ భవనంలో చేరిన వారిని బయటకు రానిచ్చే ప్రశ్న లేదని కేకలు పెట్టి నినాదాలు చేశారు. దానితోకొంత మంది శాసనసభ్యులు బయటికి వచ్చి, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోరుతూ తీర్మానం చేయడం మినహా తాము మరొక ఏ తీర్మానమూ ఆమోదించమని నాగ్దానం చేస్తూ సమాధానాలు చెప్పారు.

వ్యతిరేకులకు జోహార్లు

ఈ సమావేశానికి ఉపముఖ్యమంత్రి శ్రీ పి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు

(మిగతా 1వ పేజీలో)

22వ తేదీన మున్సిపాల్టీల ఉపాధ్యాయుల సమ్మె

— కార్యవర్గం తీర్మానం

విజయవాడ, డిశంబరు 17: రాష్ట్ర మునిసిపల్ ఉపాధ్యాయుల సంఘ కార్యవర్గం నేడు ఇక్కడ కాకాని టీచర్స్‌గిల్డ్‌హాలులో సమావేశమై, ముల్కీ నిబంధనలను పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ డిశంబరు 22వ తేదీన లాంచనప్రాయంగా జరిగే సమ్మెలో పాల్గొనవలసినదని ఆంధ్ర ప్రాంతంలోని మునిసిపాలిటీలలో పనిచేసే ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేస్తోంది.

సమావేశానికి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ నోరి రామశాస్త్రి అధ్యక్షత వహించారు. గుంటూరు, కృష్ణ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాలలోని వివిధ మునిసిపాలిటీలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ప్రతినిధులు హాజరయ్యారు. సంఘ కార్యదర్శి శ్రీ ఎం. కృష్ణమూర్తి పత్రికలకు జారీ చేసిన విధాన ప్రకటనను కార్యవర్గం ఆమోదించింది.

క్రియుంలు కె. ఎస్. ప్రకాశరావు (రాజమండ్రి), ఎ. ఎస్. మల్లిఖార్జునరావు (చీరాల లూరిపేట), ఎం. బసవపున్నారావు (తెనాలి), కె. శేషారావు (కాకినాడ), టి. పార్థసారథి (నరసరావుపేట), కె. రాధాకృష్ణమూర్తి (గుంటూరు), కె. ఇజ్రాయిల్ (బందరు), ఎ. వి. హనుమంతరావు (రాజమండ్రి), బి. బి. రావు (విజయవాడ), తదితరులు ప్రసంగించారు.

రాజీనామా యిచ్చిన మంత్రులపై చర్య

(1వ పేజీ తరువాయి)

ప్రశ్నించగా, శాసనసభా కాంగ్రెసు పక్షం దానిని పరిశీలించవలసి ఉంటుందని ఆయన జవాబిచ్చారు.

అధిష్టానవర్గాన్ని అడిగిన వివరణలు ఎన్నాళ్లయినా రానందువల్ల, మరో దారిలేక వారు విజయవాడ వెళ్లారుగదా అని ప్రశ్నించగా ప్రధానితగు సమయములో వివరణలు చేయగలరని తాము మొదటినుంచి చెబుతున్నామని ముఖ్యమంత్రి జవాబిచ్చారు.

మొదట మంత్రివర్గ సమావేశం, తరువాత కాంగ్రెసు పక్షం సమావేశం జరిగిన రోజున కూడా అదే మాట తాము చెప్పామని ఆయన అన్నారు. తాము తెలుసుకున్న వివరణలు, ఉపముఖ్యమంత్రి విన్న ఆరోపణలు రెండింటినీ గురించి ఆనాటి సభలో వివరించామన్నారు. ఏ ఏ అంశాలమీద పైవారు ఒప్పుకున్నదీ చెప్పామన్నారు.

విజయవాడ సమావేశంలో ప్రత్యేకాంధ్ర ఉద్యమము ఉద్భుత రూపం ధరిస్తుందని అనుకుంటున్నారా అన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి ఆ ఉద్యమ నిర్వాహకులను ఆ ప్రశ్న అడగండి అన్నారు. తాము దానిని గూర్చి చెప్పలేమన్నారు.

సమైక్య ఆంధ్రకు అంకితమైన శాసనసభ్యులు ఇక పర్యటనకు బయలుదేరుతున్నారా అన్న ప్రశ్నకు ముఖ్యమంత్రి అది వారినే అడగాలని, తప్పకుండా వారు వెళ్లగలరని అనుకుంటున్నామని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజాబాహుళ్యం ముల్కీ ప్రసక్తి సమైక్య ఆంధ్రకే స్థిరంగా అంకితమై ఉన్నదని తమ అచంచల విశ్వాసం అన్నారు.

మంత్రివర్గ పునర్నిర్మాణం గురించి ఏమి చేస్తున్నారని ప్రశ్నించగా, ఇంకా మంత్రులు రాజీనామాలే అంగీకరించలేదు తాము ఏమి చేయగలమని ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

టీ లలో యార్లగడ్డ వెంకన్న చౌదరి అరెస్టు

చీరాల, డిసెంబరు 17: న్యూఢిల్లీ ఆంధ్ర సంఘం మాజీకార్యదర్శి శ్రీ యార్లగడ్డ వెంకన్నచౌదరి ముల్కీ నిబంధనలపై ప్రధాని వంచనాత్మక వధకానికి నిరసనగా నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు. ఆయనను పోలీసులు నేటి ఉదయంఅరెస్టు చేశారు. (స్వ. వి)

జిల్లా పరిషత్ అధ్యక్షుల వివర్శ

తెలంగాణా ఎం.ఎల్.ఎ.లకు గల స్వేచ్ఛ ఆంధ్ర శాసన సభ్యులకు లేకపోవడం గర్హనీయం

(స్వకీయ విలేఖరి)

నెల్లూరు, డిసెంబరు 17: తెలంగాణా ప్రాంతీయ సంఘం ఖర్చుపై అంటే ప్రభుత్వం ఖర్చుపై తెలంగాణా ప్రాంతంలోని శాసన సభ్యులు సమావేశాలు జరుపుకుంటూ నిర్ణయాలు తీసుకునే అవకాశం వారికి యిచ్చి ఆంధ్ర ప్రాంతం కాంగ్రెసు శాసన సభ్యుల సమావేశం ఏర్పాటు చేయబడినప్పుడు దానిని బహిష్కరించాలని పార్టీ నాయకులు శాసన సభ్యులపై ఒత్తిడి తీసుకురావటం గర్హనీయమని నిన్న జరుగుట జరిగిన ఆంధ్ర ప్రాంత జిల్లా పరిషత్ అధ్యక్షుల సమావేశం సమయం తెలిసింది.

శ్రీ బి. వి. సుబ్బారెడ్డితోసహా తొమ్మిది మంది ఆంధ్ర మంత్రులు ఆంధ్ర ప్రాంత ప్రజల శ్రేయస్సుకై తమ పదవులను విడనాడటం అభినందనీయమనీ, మంత్రులను పూర్తిగా బలపర్చాలని సమావేశం నిర్ణయించింది. సమావేశానికి నెల్లూరుజిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎం. గోపాలకృష్ణ రెడ్డి అధ్యక్షత వహించారు.

ఇటీవల తెనా

గుంటూరులో మ:ల్కి వ్యతిరేక ప్రదర్శన

పట్టణ కళాశాలల అధ్యాపకవర్గము పిల్పిస్తి

గుంటూరు, డిసెంబరు 17: 15 వ తేదీన గుంటూరు పట్టణ కళాశాల అధ్యాపక వర్గ ప్రతినిధులు సమావేశమై యీ క్రింది తీర్మానమును చేసిరి.

ముల్కీ వ్యతిరేకోద్యమములో పాల్గొనుటకు పశ్యులందరూ ఏకగ్రీవముగా ఆమోదించి యీ సందర్భముగా గుంటూరు పట్టణములో 22-12-72 న జరుగబోవు ముల్కీ వ్యతిరేక ప్రదర్శనలో వివిధ సంస్థల సంఘీభావంతో పట్టణ కళాశాలల అధ్యాపక సంఘ సభ్యులందరు పాల్గొనవిచ్చలుంచిరి.

కనుక మన పట్టణములోని వివిధ కళాశాలల అధ్యాపకులు 22 వ తేదీన మధ్యాహ్నము 1.00 గంటకు బ్రహ్మానందరెడ్డి స్టేడియంనుండి బయలుదేరు పూరేగింపులో పాల్గొని కార్యక్రమమును జయప్రదము చేయవలసిందిగా గుంటూరు పట్టణ కళాశాలల అధ్యాపక సంఘము కోరుతున్నది.



విజయవాడలో 17 న ఆంధ్రరత్న భవన్‌లో ఆంధ్రప్రాంతపు కాంగ్రెస్ లెజిస్లేటర్లు, పరిషత్, సమితులు అధ్యక్షుల సమావేశం నిర్ణయం వినడంకోసం లోడ్లపైకి గుమికూడిన జనసమూహాలు

కాకినాడలో బంద్: పెద్ద ఊరేగింపు

కాకినాడ, డిసెంబరు 17: ప్రధానమంత్రి పంచమూర్త పథకానికి నిరసనగా, ప్రత్యేక ఆంధ్రరాష్ట్రాన్ని కోరుతూ, ఐక్యకార్యాచరణ కమిటి ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని కాకినాడ పట్టణంలో నిన్న పూర్తిగా బంద్ జరిగింది. దుకాణాలు, వర్తక, వాణిజ్య సంస్థలు, బ్యాంకులు, తంబి, తపాలా, కార్యాలయాలు కాస్త్రీ, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు మూసివేయబడ్డాయి. బస్సులు, రిక్షాలు సహా రవాణా రాకపోకలు నిల్చిపోయాయి. సెక్రటరీయేట్‌పై జైఆంధ్ర పతాకాలు ఎగురవేయబడ్డాయి. విద్యార్థులు, పురపాలక సంఘ ఉద్యోగులు సమ్మె చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో 50శాతం మంది ఉద్యోగులు మాత్రమే పనిచేశారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్లు,నర్సులు సమ్మెచేస్తున్నారు. సినిమాహాళ్లు, హోటళ్లు మూసివేయబడ్డాయి.

ఉదయం 11 గంటలకు మూడుమెట్ల కొండపున బ్రహ్మాండమైన పూరేగింపు జరిగింది. లక్షమంది ప్రజలు పూరేగింపులో పాల్గొన్నారు. సుమారు 50 బస్సులలోనూ లారీలలోనూ ఉన్న యువజనులు "జైఆంధ్ర" "ముల్కీ డౌన్" అనే నినాదాలు చేశారు. కాకిన పక్షులు శ్రీయుతులు సి. వి. కె.రావు, ఎమ్. సత్యరాజు, పి. పద్మనాభం, సై. సూర్యనారాయణ, ఐక్యకార్యాచరణనాయకులు శ్రీయుతులు పం. వి. శాస్త్రి, పి.సీతారామయ్య, కె. రామకృష్ణ, సి. జనార్దనరావు, విద్యార్థి నాయకులు పూరేగింపు ముందు భాగంలో వున్నారు. వివిధ సంస్థలు, సంఘాల వారు తమ బానర్‌లు ధరించి పూరేగింపులో పాల్గొన్నారు. పట్టణ చరిత్రలో మునుపు ఎన్నడూ ఎరుగనంతటి బ్రహ్మాండమైన ఈ పూరేగింపు ప్రశాంతంగా జరిగిపోయింది. న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, ఎన్. జి.ఒలు సుమారు 120 సంఘాల ప్రతినిధులు ఉన్నత పాఠశాలల, కళాశాలల, విద్యార్థులు కార్మిక సంఘాల ప్రతినిధులు పూరేగింపులో పాల్గొన్నారు. మంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ బత్తినబ్బారావు కూడా పూరేగింపులో పాల్గొన్నారు. పలువురు మహిళలు, పిల్లలు సైతం ఈ ప్రజానాహినిలో ఉన్నారు— పూరేగింపు చివరిలో పోలీసువ్యాన్లు ఉన్నాయి. (స్వ. వి)

సమ్మె కొనసాగింపునకు జూనియర్ ఇంజనీర్ల నిర్ణయం

విజయవాడ, డిసెంబరు 17 : ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ ఇంజనీర్లు తమ సమ్మెను కొనసాగించాలని, ఉద్యమం తీవ్రతరంచేయాలని నిర్ణయించారు. జూనియర్ ఇంజనీర్ల కార్యాచరణ సంఘం నేడు యిచ్చిన సమావేశం ఇరవై యీ నిర్ణయం గైకొన్నారు.

ప్రస్తుత పరిస్థితిని సమీక్షించి కార్యక్రమాన్ని నిర్ణయించటానికి ఏర్పాటు చేయబడిన యీ సమావేశానికి 12 జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైనారు.

ఆంధ్రరాష్ట్రం కోసరం జరుగుతున్న ఆందోళనలో తమ సంఘం కూడా చురుకుగా పాల్గొనాలని కార్యాచరణ సంఘం తీర్మానించింది. ఈ నెల 20వ తేదీన తిరిగి సమావేశం జరుపాలని కార్యాచరణసంఘం నిర్ణయించింది.

ఉపముఖ్యమంత్రికి యుతర మంత్రులకు జూనియర్ యింజనీర్ల సంఘం తరపున నేడు వినతి పత్రాలు సమర్పించబడినవి. పంచసూత్ర పథకాన్ని చట్టబద్ధంగా అమలు చేసే జూనియర్ ఇంజనీర్లకు కలిగే నష్టాలను గురించి ప్రధానికివివరించటానికిముగ్గురు సభ్యులు గల ప్రతినిధి వర్గాన్ని ఢిల్లీకి పంపాలని కూడా నిర్ణయించారు.

ఆంధ్రప్రాంతంలో సుమారు 2000 మంది జూనియర్ ఇంజనీర్లు సమ్మెలో పాల్గొంటున్నారు.

బందరు మునిసిపల్ సిబ్బంది ఊరేగింపు: కమీషనర్ నాయకత్వం

("స్వకీయ విలేఖరి")

బందరు, డిశంబరు 16 : ముల్కీ నిబంధనకు వ్యతిరేకంగా బందరులో మునిసిపల్ ఉద్యోగులు సుమారు 600 మంది కమీషనర్ శ్రీ ఎం. భాస్కరరావు నాయకత్వంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం నినాదాలుచేస్తూ నిన్న ఉదయం పూరేగింపు జరిపారు. వీరు నిన్న ఒకరోజు సమ్మె చేశారు. సమ్మెలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టరు రామారావు కూడా పాల్గొన్నారు.

డాక్టర్ల సమ్మె

ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రిలోని 14 గురు డాక్టర్లు 11 నుంచి సమ్మె చేస్తున్నందున ఆసుపత్రి నిర్మానుష్యంగా ఉంది. మొదటిరోజు మూడు రోజులపాటు 35 మంది నర్సులు కూడా సమ్మెలో చేరారు. రోజూ 300మంది ఇన్‌పేషెంట్లు ఉండేలను స్థితిలో నిన్న 11 మంది మాత్రం ఉన్నారు. సూపరింటెండెంట్ శ్రీ టి. సూర్యప్రకాశరావు అత్యవసర కేసులను మాత్రం పరిశీలిస్తున్నారు.

నాల్గవ తరగతి ఉద్యోగులు ఎస్. జి. ఒ.లు, విద్యుచ్ఛక్తి బోర్డు ఉద్యోగులు సమ్మెను కొనసాగిస్తున్నారు.

గెజిటెడ్ ఉద్యోగుల సామూహిక సెలవు

స్వకీయ విలేఖరి

బందరు, డిసెంబరు 17 : ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రధాని పథకానికి నిరసనగా బందరులోని గెజిటెడ్ అధికారులు నిన్న మూకుమ్మడిగా కాజువల్ లీవు పెట్టారు.

గుడివాడ

గుడివాడ, కైకలూరు తాలూకాలలోని సుమారు 60 మంది గెజిటెడ్ ఆఫీసర్లు సెలవు పెట్టారు.

గుడివాడ పురపాలక సంఘ ఉద్యోగులు, ఆరోగ్యశాఖ ఇన్‌స్పెక్టర్లు తదితర సిబ్బంది సుమారు 200 మంది కాజువల్ లీవుపెట్టారు

నిన్న గుడివాడలో జైఆంధ్ర పతాకను ఆర్. డి. వో. ఆఫీసులో కట్టడానికి ప్రయత్నిస్తూ ఆఫీసును కావలా కాస్తున్నగస్తీలో పోలీసులతో మాట్లాడుతూండగా ఆఫీసు వెనుక నుంచి కొందరు జైఆంధ్ర పతాకను కార్యాలయంపై ఎగురవేశారు. ఆ ఆవరణలోనే పిల్లలు క్రికెట్ ఆడుతుండగా విచక్షణ లేకుండా బెండా పట్టారన్న మిషంతో ఆ పిల్లలను నిర్బంధించి తర్వాత వదిలివేసినట్లు కార్యాచరణ ప్రతినిధి చెప్పారు.

మొన్న అమరావతిలో పోలీసులు జరిపిన కాల్పులపై కార్యాచరణ సమితి తీవ్రంగాగర్హించింది. ఆకాశవాణి తప్పుడు వార్త ఆధారంగా నిన్న పట్టణంలో హర్తాల్, బంద్ నిర్వహించారు. ఈ నెల 20వ తేదీన తిరిగి సమావేశం జరుపాలని కార్యాచరణ సంఘం నిర్ణయించింది.

నిన్న స్కీడరు గుమాస్తాలు రిలే నిరాహార దీక్ష చేశారు. (స్వ. వి)

గుంటూరు

గుంటూరు జిల్లా గెజిటెడ్ ఆఫీసర్లు 350 మంది నిన్న మూకుమ్మడి కాజువల్ లీవులు పెట్టారు. వీరు ఎవరూ పనులలోనికి హాజరు కాలేదు.

నిన్న ప్రజాపరిషత్తు కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు మునిసిపాలిటీ కార్యాలయము, సెంట్రల్ ఎక్సైజు, ఇన్‌కంటాక్సు కార్యాలయములపై ప్రత్యేకఆంధ్ర పతాకాలను ఎగుర వేశారు. ఈ సందర్భములో దాదాపు 30 మందిని నిర్బంధములోకి తీసుకొని తదుపరి వదిలివేశారు.

పాల్రాజెక్టు పనివారు మవున ప్రదర్శన జరిపి కలెక్టరుకు విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

పెదకాకానిలో నిన్న విజయవాడ గుంటూరు రోడ్డుపై 2 గంటలసేపు ఆంధ్ర యువసేన వారు రాక పోకలను స్తంభింపజేశారు. (స్వ. వి)

ఏలూరు

పశ్చిమ గోదావరి జిల్లాలో 50 శాతం గెజిటెడ్ ఉద్యోగులు కాజువల్ లీవు పెట్టి, పనులలోనికి రాలేదని జిల్లా కలెక్టర్ శ్రీ గోవిందరాజన్ చెప్పారు. కొవ్వూరు, నరసాపురంలో ఎవరూ సెలవు పెట్టలేదు. ఏలూరులో రెవిన్యూ, కమర్షియల్ టాక్స్, పౌరసరఫరా, జుడిషియల్, ఎక్సైజు అధికారులు పనులలోనికి వచ్చారు. వ్యవసాయం, సహకార, విద్య, పి. డబ్లు డి. రోడ్లు, భవనాలు, పౌర సంబంధాల జిల్లా పరిషత్, మెడికల్ శాఖల గెజిటెడ్ అధికారులు సెలవు పెట్టారు. (స్వ. వి)

ఆంధ్రోద్యమానికి షెడ్యూల్డు కులాల సంఘం మద్దతు

విజయవాడ, డిసెంబరు 17 : ముల్కీ నిబంధనలు, ప్రత్యేక బడ్జెట్, ప్రాంతీయ సంఘం రద్దు కావాలని, లేదా ప్రత్యేకఆంధ్ర రాష్ట్రం ఏర్పడాలని, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ సంఘం నిన్న ఇక్కడ తీర్మానించింది. సంఘం అధ్యక్షుడు శ్రీ జె. సత్యనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు బి. ఆశీర్వాదం (ప్రసన్నమోహనరావు, ఎల్. జనార్దనరావు, ఎం. చంద్రమవులి, డాక్టర్ ఎం. వెంకటరత్నం, డి. పూర్ణచంద్రరావు)ప్రభృతులు ముల్కీ నిబంధనలవల్ల ప్రతిబంధకాలను గురించి ప్రసంగించారు.

ప్రత్యేకాంధ్రోద్యమం ప్రజోద్యమం అని పేర్కొంటూ, ముల్కీ నిబంధనలను షెడ్యూల్డు కులముల వారికిచ్చే రిజర్వేషన్లతో పోల్చిన డాక్టర్ చెన్నారెడ్డికాగని, లష్టీ ప్రకటనలు పట్టుకు వేలాడువారికిగాని ఈ రెండింటి మధ్య గల మవులికమైన తేడా తెలియక పోవడం పట్ల సమావేశం విచారం వ్యక్తంచేసింది. ప్రధాని పథకానికి వ్యతిరేకంగా జరిగే ఉద్యమంవల్ల షెడ్యూల్డు కులాల రిజర్వేషన్లకు భంగం వాటిల్లుతుందని భావించడం అర్థరహితమని సంఘం పేర్కొన్నది.

శ్రీ కె. రమణయ్య (కార్యదర్శి) వందన సమర్పణతో సభ ముగిసింది.

విజయవాడ సభ: రంగా హర్షం

విజయవాడ, డిసెంబరు 17: నేడు విజయవాడలో జరుగుచున్న మంత్రుల శాసన సభ్యుల ఇతర నాయకుల సమావేశంవలన సత్ఫలమే ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం అవతరణకు స్థోదికారాలదనే విశ్వాసాన్ని ఆచార్య రంగా నిన్న ఇచ్చట ఒక ప్రకటనలో వెలిబుచ్చారు.

ఆ ప్రకటనలో శ్రీ రంగా ఇట్లా తెలియచేశారు.

"ఎట్టకేలకు ఆంధ్రమంత్రులు కొందరు భోత్సవం జరిపారు.

జై ఆంధ్ర పతాకం ఆవిష్కరించారు. శ్రీయుతులు ఎస్. శ్రీనివాసులురెడ్డి, గుజ్జల గంగాధరరెడ్డి, రాజగోపాలరావు శతపతి ప్రభృతులు హాజరయారు. ఉద్యమానికి ప్రతి ఒక్కరు అర్థిక సహాయం కేంద్రకార్యాలయానికి పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ప్రచార కార్యక్రమం

రాష్ట్ర నిర్మాణోద్యమ కర్తవ్యాన్ని ప్రజలకు వివరించడానికి శ్రీయుతులు నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎ. శ్రీరాములు, గుజ్జల గంగాధరరెడ్డి, వసంత నాగేశ్వరరావు, త్రివుర వేని శివప్రసాదరావులు ఈ దిగువ గ్రామాలలో బహిరంగ సభలలో ప్రసంగిస్తారు.

17 వ తేదీ గుడ్లవల్లేరు, సుబ్రహ్మణ్యపురం, 18 వ తేదీ కైకలూరు, ఆకివీడు 19 వ తేదీ కనిగిరి, కంచుకూరు, 20 వ తేదీ నాగార్జునసాగరం విజయవాడ 21 చిలకలూరిపేట, వంకాయలపాడు 22వ తేదీగుంటూరు, తాడేపల్లి.

హైదరాబాద్ ముసుగునుండి నెలుపలికివచ్చి సమయానుకూలముగా ధైర్యముతో పార్లమెంటు సభ్యులను, శాసన సభ్యులను, పంచాయతీరాజ్య అధినేతలను ఈనాడు సమావేశం కావలసినదని కోరినందులకు సంతోషము. తద్వారా అశేష ఆంధ్ర ప్రజలు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణము కోరికను బలపర్చుటకు కాంగ్రెసు శాసన సభా సభ్యుల ద్వారా కేంద్ర ప్రభుత్వ నాయకులకు తెలుపుటకు అవకాశము కలుగుచున్నది.

నేటి సభ ద్వారా కాంగ్రెసు శాసన సభా సభ్యులు మున్సిపల్ నాయకులు, పంచాయతీరాజ్య పెద్దలు, ప్రభుత్వోద్యోగులందరు ప్రజల ప్రత్యేక రాష్ట్ర వాంఛను బలపర్చుటకు ఏయే విధానములో వ్యవహరించవలెనో నిర్మాణయుతమునూ శాంతియుతమునూ భారతీయ సమైక్యతకు అనుగుణముగా మారించెదరని ఆశిస్తున్నాను. వారిచే కార్యక్రమం త్వరితముగా ప్రత్యేక రాష్ట్ర సిద్ధనకు తోడ్పడవలయును. రాజకీయ పార్టీ నాయకులు ప్రత్యేకముగా కాంగ్రెసు నాయకుడు రాజకీయ పార్టీలకు అతీతమైన పార్టీ సదాశికతో నిమిత్తములేక ఈ రాష్ట్ర విభజన పరిష్కారము చేయు ప్రయత్నములో పార్టీ 'వో'లను జారీ చేయడము, క్రమశిక్షణ చర్యలు ప్రయోగించడము సముచితం కాదు. ఈ సభవారు ప్రభుత్వోద్యోగులకు ఇచ్చే సూచనగాని, తమకుగా నిర్ణయించుకొనే కార్యక్రమం కేంద్ర ప్రభుత్వమునకు సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణమే జాతీయాభివృద్ధికి ఆత్యవసరమని తోచునట్లుండవలెను.

కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన సాంఘిక ఆర్థిక సంస్కరణలను సత్వరముగా సంతృప్తికరముగా అమలు సరుచుటకు ఉపయోగపడుటకే ఈ ఉద్యమము ప్రత్యేక అవసరమగుచున్నదని నా విశ్వాసము."

ప్రభుత్వ బదిరింపులకు లొంగక సమ్మె సాగించండి

4వ తరగతి సిబ్బంది సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, డిశంబరు 17 :ఆంధ్ర తాత్కాలికోద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. ప్రసాదరావు నిన్నటక ప్రకటనచేస్తూ,సమ్మెలో పాల్గొన్న తాత్కాలిక సిబ్బందిలో కొంతమంది డిశంబరు 5 నాటి ప్రభుత్వ ఉత్తర్వు ప్రకారం ఉద్యోగాలనుంచి బర్తరఫ్ చేశారనీ, తమను తొలగించిన దానిపై ఇద్దరు ఉద్యోగులు హైకోర్టులో రిట్ దరఖాస్తులు చేశారనీ, సమ్మె చేస్తున్న తాత్కాలిక ఉద్యోగులను తొలగిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులపై హైకోర్టు 'స్టే' ఇచ్చిందనీ పేర్కొన్నారు.

ప్రజా ఉద్యమంలో ఉద్యోగులను చేరకుండా నిరోధించడానికి ప్రభుత్వం అనేక రకాల బెదిరింపులను చేస్తున్నదనీ, కొన్ని కోర్కెల సాధనకై సమ్మెలో పాల్గొనే ఉద్యోగులను తొలగించడం రాజ్యాంగ విరుద్ధమనీ ఆయన అన్నారు. ప్రస్తుత ఆందోళనకు పరిష్కారాన్ని కనుగొనడానికి మారుగా, ప్రభుత్వం తాత్కాలిక ఉద్యోగులను బాధించి పరిస్థితిని తీవ్రతరం చేస్తున్నదని చెప్పారు.

ప్రభుత్వ బెదిరింపులకు లొంగకుండా కృత నిశ్చయంతో సమ్మెను కొనసాగించవలసిందని ఉద్యోగులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు : యూత్ టర్కుల తీర్మానం

గుంటూరు, డిసెంబరు 17 : ఆంధ్ర యూత్‌టర్కులు మొన్నరాత్రి ఇక్కడ ఆంధ్ర యూత్‌టర్కుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. భుజంగరావు అధ్యక్షతన సమావేశమై ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానించారు.

ప్రధాని పంచసూత్ర పథకాన్ని, తెలంగాణను ప్రత్యేక సంఘం, ప్రత్యేక బడ్జెట్ కొనసాగింపును తీవ్రంగా విమర్శిస్తూ, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంఏర్పాటు చేయాలని కోరుతూ శ్రీయుతులు కె. భుజంగరావు, ఎస్. రాజేశ్వరరావు, కె. వెంకటేశ్వరరావు, కె. రత్నాకరరావు, షేక్‌గౌస్,అమీర్‌బేగ్, మహమ్మద్ నూరుల్లా, శ్రీమతి సమర్ జన్నా ప్రసంగించారు.

పాల్రాజెక్టు సిబ్బంది సమ్మె జయప్రదం

విజయవాడ, డిసెంబరు 17 : ముల్కీ నిబంధనలు, తెలంగాణ ప్రాంతీయ సంఘం, ప్రత్యేక బడ్జెట్‌ను రద్దుచేయాలని లేదా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రధాని పంచసూత్ర పథకాన్ని నిరసిస్తూ ఆంధ్ర ప్రాంతంలోని పాల్ ప్రాజెక్టు సచివాలయ, ఇతర ఉద్యోగులు నిన్న ఒకరోజు సమ్మెలో నూటికిమూరుసార్లు పాల్గొన్నారని, సంయుక్త కార్యాచరణ సంఘం కన్వీనర్ శ్రీ కొల్లి దుర్గాప్రసాద్‌రావు తెలియజేశారు.

సిమ్లా, డిసెంబరు 17 : హిమాచల్ ప్రదేశ్ శాసనసభలో సర్దార్ నంద్రి మంత్రి వర్గం మీద అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు వచ్చిన నోటీసును సభవారు అంగీకరించారు. దీనిపై చర్చకు తేదీ నిర్ణయం త్వరలోనే జరుగుతుంది.

విజయపురిలో 20 వ తేదీన తెలంగాణా, ఆంధ్ర వేర్పాటుదారుల సంయుక్త సభ

విజయపురి, డిసెంబరు 17 : తెలుగు ప్రజాసమితి ఆధ్వర్యంలో ఈనెల 20 వ తేదీన విజయపురిలో జరిగే సమావేశానికి తెలంగాణా ప్రజాసమితి నాయకులు, తెలుగు ప్రజాసమితి కార్య నిర్వాహకవర్గంవారు హాజరు కాగలరని కన్వీనర్ శ్రీ వి. లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో పేర్కొంటున్నారు.

తెలుగు ప్రజాసమితి కార్యనిర్వాహకవర్గం శ్రీ త్రిపురనేని శివప్రసాద్ అధ్యక్షతన సమావేశమై ఉద్యమ స్థితులను సమీక్షించారు. పదవీత్యాగం చేసిన నాయకులు నాయకత్వం పదవ్యనను విస్మరించి కార్యకర్తలుగా ఉద్యమానికి సహకరించవలసిందిగా కోరుతున్నారు. అమరావతి కాల్పులపై న్యాయ విచారణ జరిపించాలన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతం నాయకులు 20వ తేదీన విజయపురిలో జరిగే సభలో పాల్గొని రెండు రాష్ట్రాల ఏర్పాటుకు చర్య తీసుకోవలసిందిగా కేంద్రాన్ని కోరడానికి నిశ్చయించారు.

తెలంగాణా ప్రజాసమితి ఆధ్వర్యంలో శ్రీయుతులు టి. సత్యనారాయణరెడ్డి (అధ్యక్షులు), శ్రీమతి జె. ఈశ్వరీబాయ్, (శాసన సభ్యురాలు), టి. పురుషోత్తంరావు (ఎం.ఎల్.ఎ), సింగరి గోవిందరావు, ఎస్. యాదవరెడ్డి, ముజఫరుద్దీన్ (ఖమ్మం) రాజారెడ్డి (కరీంనగర్) సురేంద్రరెడ్డి (వరంగల్), సంజీవరెడ్డి (నల్గొండ) టి. కుమార్ (విద్యార్థి నాయకుడు) వి. రాజేశ్వరరావు (మహబూబ్‌నగర్) శంకరరావు బలోద్దర్ (హైదరాబాద్) జి. ఎం. ఆంజయ్య (సికింద్రాబాద్) టి.ఆంజనేయులు (కరీంనగర్) నారాయణశాస్త్రి రావు (వరంగల్) డాక్టరు పురుషోత్తం అనంతరెడ్డి, (హైదరాబాద్) రామకృష్ణారెడ్డి (ఎన్. జి. ఒ.ల సంఘం— తెలంగాణా) డాక్టరు సందీప్ సింగ్, జయరాజ, రాజలింగంలు హాజరవుతారు.

ఆంధ్ర మహిళా కేంద్ర కార్యాచరణ సంఘం తరపున శ్రీయుతులు తెన్నేటి విశ్వనాథం, ఎస్. శ్రీనివాసులురెడ్డి ఎం. ఎల్. ఎ., ఎ. శ్రీరాములు ఎం. ఎల్. ఎ., జి. గంగాధరరెడ్డి, వసంత నాగేశ్వరరావు ఎం. ఎల్. ఎ. పి. వి. కె. రావు ఎం. ఎల్. ఎ., త్రివురవేని శివప్రసాద్, వి. ఎ. నౌదరిలు హాజరవుతారు. శ్రీయుతులు ఎస్. వెంకటరత్నం ఎం.ఎల్.ఎ., అచ్చన్న ఎం.ఎల్.ఎ. శ్రీ ఎస్. టి. రంగా ప్రభృతులను కూడా సమావేశానికి ఆహ్వానించినట్లు కన్వీనర్ శ్రీ వి. లక్ష్మీనారాయణ తెలియజేస్తున్నారు.

ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి

విజయవాడ, డిసెంబరు 16 : ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ప్రధాన కార్యాలయం విజయవాడ గాంధీనగరలోని తాజ్ మహల్ హోటలు ఎదురుగాగల భవనంపై శాసన సభ్యులు శ్రీ ఎ. శ్రీరాములు ప్రారంభోత్సవం జరిపారు.

జై ఆంధ్ర పతాకం ఆవిష్కరించారు. శ్రీయుతులు ఎస్. శ్రీనివాసులురెడ్డి, గుజ్జల గంగాధరరెడ్డి, రాజగోపాలరావు శతపతి ప్రభృతులు హాజరయారు. ఉద్యమానికి ప్రతి ఒక్కరు అర్థిక సహాయం కేంద్రకార్యాలయానికి పంపవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



స్వప్నసుఖానికి అలవాటుపడి మగసిరి కోల్పోయిన వారికి గమనిక!

సగం మనిషిగా ఎందుకు బ్రతకాలి?

సోదరుడా!

యౌవనంలో ప్రవేశించకముందే శృంగార కోల్పోయి, వైవాహికజీవితంలో అడుగిడి, సుఖంపొందలేక బాధపడుచున్నారా? పిల్లలు లేకుండా పెండ్లిళ్లు చేసి, లేక, లేదంటే, అందాలు చేకూర్చు దురలవాటులకు బలయినవారు. తరచుగా అమ్మాయిలతో, వేశ్యలతో, సరాలపడుతూ అక్కడ, తమ సంసారాలను అక్కడ, పిల్లలతో, స్నేహితులతో అన్యోన్యతను పంచోలేకపోతారు. వివాహానికి ముందు వివరాలన్నీ తల్లిదండ్రులకు తెలియవు. ఇప్పుడు భయపడ నవసరంలేదు. "మా పంచలోహ భస్మం" వుపయోగించండి. తరచుగా వస్తున్నదాన్ని దూరంచేసి, వరాల పటుత్వం ధాతువృద్ధి కలిగించి, దాంపత్యజీవితంలో ఏర్పడిన సమస్యలు తీరగలవు. మీ దాంపత్య జీవితం సుఖమయం కావడానికి ఉత్తమ ఔషధం 'పంచలోహ భస్మం' తప్పకా ఇర్చుట ఉచితం వర్ణనం లేదు. ముందు తరయోగించుచున్నవారి దాని గుణము తెలియును. ఆర్డరు పంపినచో తత్వరాలకు జవాబు. భస్మబదులుగా, పురుషత్వం లోపించువారికి (రహస్య వ్యాధి) ఒకనెల చికిత్సకు స్పెషల్ 35/— రూ. వి.పి.పి. ద్వారా పంపబడును.

తయారుచేయువారు:

శరవణ మెడికల్ హాల్ (PKD)

శివదాపురం, ఎస్ ఇ., సేలం జిల్లా, తమిళనాడు.

హార్లిక్స్ సంతోష కుటుంబాలకు

1000కి పైగా బహుమతులు!

లక్ష రూపాయిలు విలువైనవి గెల్చుకోండి!

ప్రథమ బహుమతి: ఎంబాసడర్ మార్కు II కారు లేదా 25,000 రూ॥లు రొఖ్ఖం

త్వరపడండి! యిప్పుడే పోటీలో చేరండి!

ఎంట్రీ ఫారాలు మీ హార్లిక్స్ డీలర్ల వద్ద

పోటీ ముగింపు తేదీ: డిసెంబరు 31, 1972

'హార్లిక్స్' మంచి పుష్టికరమైనది

'హార్లిక్స్' రిజిస్టరు గావింపబడిన ట్రేడ్ మార్కు

HMM-3076 Tel.

కొత్త యేడాది పాపులారిటీ పోటీ

ఈ పత్రిక చదివేవారి కందరికి — వేలాది రూపాయలు గల 552 బహుమతులను గెల్చుకోండి. ఎంట్రీ ఫీజు లేదు.



మొదటి బహుమతి : ఒక స్కూటర్ విస్పా లేక అట్రాక్టివ్ రిజిస్ట్రేషన్.
రెండవ బహుమతి : ఒక చేప్ రికార్డర్ లేక ఆటోమాటిక్ కెమెరా లేక రేడియోగ్రాం.
మూడవ బహుమతి : (540) యూషికా సూపర్ డీలక్స్ జపాన్ తయారువలె 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్స్ ధర రు. 275/— వాలుగవ బహుమతి : (10) యూనివర్సల్ జపాన్ తయారువలె 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ ధర రు. 250/—

మీరు చేయవలసినది యేమనగా

పైన చూపబడినట్టి ఖాళీ గళ్ళలో 3 (మూడు) నుండి 18 (పద్నాలుగు) వరకు గల అంకెలను అడ్డంగా నిలువుగా లేక ఎదురెదురు మూలలు ఎట్లు కూడినా మొత్తం 42 (నలుబై ఆరు) వచ్చునట్లు చేయవలెను. ఒక్కొక్క అంకెను ఒకసారు మాత్రమే ఉపయోగించవలెను.

ఎంట్రీ ఫీజు : ఎంట్రీ ఫీజు లేదు. ఇది ఒక పాపులారిటీ పోటీ మాత్రమే.

పంపుచేయుటకు ఆఖరు తేది 25—12—72. ఫలితములు తేది 28—12—72 సమాధానములపై మొత్తము 38 గల సమానా.

13	3	16	6
4	8	15	11
14	10	5	9
7	17	2	12

పోటీ నిబంధనలు : (1) ఎంట్రీలను పంపుటకు సాదా కాగితము ఉపయోగించండి. (2) సమాధానము, పేరు మాత్రము గలవి అంగీకరింపబడవు. (3) ప్రమోటర్ల తీర్పుమే శాసనమైనది. వివాదాస్పదమైనది, ఈ పోటీ విషయములో ఇది యొక్క ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీలు యొక్క సంఖ్యను బట్టి ఫలితములు ఆధారపడి వుండును. బహుమతులు పంపుట యివ్వబడును. (5) మొదటి బహుమతి (1) మా ఆఫీషియల్ లిస్టు పాలాక్షర్‌లో సక్రమంగా సమాధానములు కనుగొనబడినదానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి (1) పైన అడ్డంగా మన్న మొదటి బహుమతులలో సమానంగా బహుమతులు ఇవ్వబడును. (7) మూడవ బహుమతి (540) మా ఆఫీషియల్ లిస్టు లో పరుగులలో యే అంకెనానిసమానమగా మన్నవారికి ఇవ్వబడును. (8) తాలుగవ బహుమతిని ఈ క్రింది పేర్కొనబడినట్టి ప్రకారము నుండి (10) ఎన్నుకోవడానికి ఇవ్వబడును. (9) గెలుపొందినవారు బహుమతులు పొందుటకు పోస్టేజీ, పాకింగు, లైసెన్సు ఫీజు చెల్లించవలెను. (10) 3 వ బహుమతి పొందినవారు పైన తెలుపబడిన ఖర్చులతోకూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను. మరియు మా నిబంధనలకు లోబడియుండవలెను. (11) ఫలితములు ప్రకటించబడిన వెంటనే లైసెన్సు ఫీజు ఎక్కడా చెల్లించవలసినదిగా వీరోలకు ఒక ఉత్తరం పంపబడును. (12) ఫలితములు ఎక్స్‌ప్రెస్ డెలివరీలో పంపుటకు 45 పైసల స్టాంపులు పంపవలెను. (13) ఒక కుటుంబం ఒక యెంట్రీ మాత్రమే పంపవలెను. (14) మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో మాత్రమే వ్రాయండి. (15) కటింగును లేక నిబంధనల రాసిని భద్రపర్చుకొని ఉపయోగానికి ఉంచుకోండి.

Director - Contest Department

World Famous Corporation (India)

2820, Pacca Katra, DELHI—6.

తెలంగాణా మిగులు నిధుల నిజస్వరూపం

(గత సంచిక తరువాయి)

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

పోలవరం ఆంధ్ర పైన్ద్రాబాదు ప్రభుత్వములు ఒప్పందం ప్రకారము ప్రాజెక్టు కింద ఖర్చు 3:2 నిష్పత్తిలో పంచుకుంటే యుండగా 1976 నుండి ఇది 2:1 నిష్పత్తిలో మార్చబడినది. పరంగా 1969 ఖర్చును 1956 నుండి తరగతోడ 2:1 నిష్పత్తికి మార్చబడి రు. కాలువపై ఖర్చు ఆయా ప్రాంతములు వారు భరించునట్లు నిర్ణయించ బడినది. భర్గవ కమిటీవారు పిటన్నిటినీ ఇట్టి రాబాలుచేసి దాము నిర్మాణ ఖర్చు 193:87 నిష్పత్తిగాను, కుడికాల్వపై ఖర్చు పూర్తిగా భరించునట్లునూ ఏదను

నీడిగుంట వెంకట కలవతరావు

కాలువ ఖర్చు 45:86 నిష్పత్తిలో పంచు కొనవలసినదిగను, నిర్ణయించిరి. దీనివల్ల ఆంధ్ర వారు కొన్ని కోట్లు నష్టపడిరి. ఇటువంటి కాలువ లెక్కల ఆధారముగా తెలంగాణా మిగులు నిధులు రు 70.39 కోట్లుగా లెక్క తేల్చిరి. ఇదేగాక అభివృద్ధి ఖర్చులో 1/3వ వంతు తెలంగాణావారికి కేటాయించి దానిని వ్యయభాగం అని సంబోధించిరి. అధిక ఖర్చులను తీసివేసి, ఖర్చులో లోటును వారికి జమచేసిరి. ఒక్క ఉదాహరణ: 1956—57 లో తెలంగాణా మిగులు రాబడి రు. 4.37 కోట్లుకాగా న్యాయభాగము అనే సాకుతో 1.95 కోట్లు కలిపి 6.33 కోట్లు తేల్చిరి. ఇట్లు 1967—68 వరకు లెక్కచూడగా

	తెలంగాణా రెవిన్యూ మిగులు నిధులు	తెలంగాణా న్యాయ భాగం	నికర మిగులు
1956 టు 1968	70.49 కోట్లు.	—(42.15 కోట్లు)	+28.34 కోట్లు

నా తేల్చియున్నారు. 2వ అంబుటమునుబట్టి చూడగా 1968 నాటికి అభివృద్ధి ఖర్చు క్రింద 42.15 కోట్లు ఎక్కువగా ఖర్చుపెట్టినట్లు విదితమవుతుంది. అంటే తెలంగాణను అశ్రద్ధ చేశారన్న కేకలు నిరాధారమని, బూటకములని తెలియుట లేదా. పైన ఉదహరించిన తప్పులతడిక లైన లెక్కలను పరిశీలించి మర్కట మార్జాల న్యాయముగా రూపొందించిన సూత్రములను న్యాయ సమ్మతముగా నిష్పక్షికముగా నవరించి లెక్కలన్నిటిని పునఃపరిశీలించినట్లైతే తెలంగాణా మిగుళ్ళు ఎండమావుల వంటివని తెలిసిగలదు. భారత కమిటీ సూత్రముల ననుసరించి 1969—70 సం. కు ఆర్థికశాఖవారు మిగులు నిధులను లెక్కకట్టగా ప్రాంతీయ సంఘమువారు వారిపై విరుచుకుపడ్డారు. అందునే ఆర్థికశాఖవారు ఆ ప్రయత్నమును విరమించుకొన్నారు.

తాజావార

1369 లో మద్యనిషేధము ఎత్తివేసిన తరువాత ఆంధ్ర ప్రాంతములో అదనముగా జమయగుచున్న ఎక్సైజ్ సుంకము ఆంధ్ర ప్రాంతమునకే జమ చేయవలసి యుండగా, ఆ నిధులు ప్రణాళిక కొరకు మోహరించబడిన ప్రత్యేక వనరులుగా చూపించి, ఉమ్మడి పద్దు క్రింద జమచేసి తెలంగాణకు మూడవ వంతు కేటాయించవలెనను కుతంత్రము జరుగుచున్నదని తెలియు చున్నది. చరిత్ర గతిని నిశితముగా పరిశీలించగల ఆంధ్ర ప్రజానీకము ఈ వివరణములను పూర్తిగా గ్రహించవలెను. ఈ ఉమ్మడి పెత్తనములో ఆంధ్ర ప్రాంతపు ప్రతినిధుల బుద్ధివైఖరివల్ల అనేక ప్రాణాలు బలి చేసి సాధించిన విశాల ఉక్కు కర్మాగారము ఒక తీరని ఆశగాను, 1955 లో మొదలు పెట్టిన గ్రిశ్లేలం ప్రాజెక్టు ఎదురుబోరు నులు లేకుండ ఒక మాయని మచ్చగాను, ప్రకాశం జిల్లాలు జిల్లాలవారు ఎంత నోరో అసించి దప్పికగొన్న నాగార్జున సాగర్ కాల్వలు, ఒక పగటికలగాను నిలిచి పోగా నడికూడి, పిడిసగర్ రైలు మార్గము వాగ్దాన ప్రణాళికలో చేర్చబడకుండ మరల తొలగించి 5వ ప్రణాళికకు వాయిదా పడటం, ఇంకా చిన్న చిన్న ప్రాజెక్టులు అభివృద్ధి పనులు ఆలస్యంగుంటిపోవడం—పిటన్నిటికీ మన ఆంధ్రప్రదేశ్ ఐక్యతా నినాదమే కారణమైతే మన విశాలాంధ్ర భారమే మనకు ప్రబల శత్రువైతే అవశ్యం దానిని విడనాడాలి. మన నాయకులు, ప్రజాప్రతినిధులకు కనువిప్పు రావాలి. వారి బాధ్యతలను వారు విస్మరించి పదవియే పరమావధియని భావించి పంచరిస్తే ఆంధ్రులకు తీరని అన్యాయము చేయుటమేగాక, శాశ్వతముగా ఆంధ్ర ప్రయోజనాలను బలిచేసి పదవులను నిలుపుకొన్నారన్న అపకీర్తి పాలవుతారని వారిని హెచ్చరించడమైనది. ప్రతి ఆంధ్రుడు కన్ను తెరచి అన్యాయాలను అరికట్టి ఆంధ్రుల న్యాయసమ్మతమైన స్థానిక హక్కుల రక్షణకై ధన, మాన, ప్రాణాలను సైతము పణముగా నొడ్డి, ఆశయసాధనకుపూనుకొంటారనిఆశిస్తున్నాను

(అయిపోయింది)

దినఫలం

18-12-1972 సోమవారం

శ. సం 1894 మార శక మానం 27

నూతన వ్యవహారాలకు

డిశంబరు 18 సోమవారం—తిథిమంచిది. నక్షత్రం మంచిదికాదు. 19 మంగళవారం—తిథిమంచిదికాదు నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు

డిశంబరు 18 సోమవారం—తిథిమంచిది. నక్షత్రం మంచిదికాదు (స్థిరయోగం సామాన్యం)

19 మంగళవారం—తిథిమంచిదికాదు. రాత్రి గం. 8.32 వరకు నక్షత్రం సామాన్యం (వాతంగయోగం మంచిది) తరువాతమంచిది. (రాక్షసయోగం మంచిదికాదు)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనింపవలెను)

మేషం:— భాగస్వాములతో కలతితేసే వ్యాపారాలు లాభిస్తాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విద్యాసైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. భరణి నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృషభం:— ఈదినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన సమాచారములు వస్తాయి. మీ ప్రయత్నాలు లాభదాయకంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. కృత్తికా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం:— మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుష్యమీ నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం:— వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు. దైవకార్యాలు నెరవేరతాయి. పుర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య:— ఇదివరకు మీకు అందోళన కలిగించినవ్యవహారాల్లో అనుకూలతలభిస్తుంది. విద్యా సైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. ఉత్తరా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

తులు:— ఈదినం మీ కార్యక్రమాల్లో వ్యతిరేక పరిస్థితియేర్పడుతుంది. ఆందోళనకు గురికాగలరు. ప్రయాణాలు వాయిదా పడతాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది. స్వాతీ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం:— మీకు ముందుండు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటే బాగుంటుంది.

ధనుస్సు:— ఇతరుల నిమిత్తం మీరు శ్రమపాందవలసివస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. మూలా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మకరం:— వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సహవాసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సంతానపరమైన సంతోషాలు లభిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కుంభం:— సౌభాగ్యమైన సంకేతములు కూడా మీకు పంట కృషి చేయుటకు కల్గుతాయి. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగైన మార్పులు తప్పవు. పుణ్యకార్యాలు చేస్తారు. ధనిష్ఠా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం:— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. రేవతీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

- మహేష్.

గంటల పంచాంగం

(శ్రీ పరీధావినామము. మార్గశిర శు. త్రయోదశి)

1972వ సం. డిశంబరు 18 సోమవారం

ఇందు: శు. త్రయోదశి: రా. 10.30 వృత్తిక రా. 11.26, వర్జ్యం: ప. 12.49 మొదలు 2.14 వరకు.

1972వ సం. డిశంబర్ 19 మంగళవారం

భౌమం: శు. చతుర్దశి: రా. 6.52, రోహిణి రా. 8.32, వర్జ్యం: ప. 1.30 మొదలు 2.54 వరకు. రా. 1.28 మొదలు 2.53 వరకు.

పరిటాల సమీపంలో వజ్రాల త్రవ్వకం

న్యూఢిల్లీ, డిశంబరు 17 : కృష్ణానది తీర ప్రాంతాలలో వజ్రాలకై భూగర్భ పరిశోధక సంస్థవారు సర్వే జరిపిన సందర్భంగా కృష్ణాజిల్లాలోని పరిటాల సమీపంలో 3 వజ్రాలు ఇంతవరకు లభించాయి. ఇవి ఒక్కొక్కటి 4.70 కారెట్లు బరువు ఉన్నాయి. నిన్న లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో కేంద్ర గనుల సహాయ మంత్రి శ్రీ షామనాజఖాన్ తెలియజేశారు.

శ్రీ వై. కోదండరామరెడ్డి వేసిన ఒక ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ అనంతపూరు జిల్లాలోని వజ్రకరూరులోను, కృష్ణా జిల్లాలోని పరిటాల ప్రాంతంలోను వజ్రాలకై భారత భూగర్భ పరిశోధన సంస్థవారు త్రవ్వకాలు సాగిస్తున్నట్లు తెలియజేశారు.

ఈ త్రవ్వకాల ఫలితంగా వజ్రకరూరు, తట్టపరంల సమీపంలో గల కింబర్‌లైట్ రకం కొండలో వజ్రాలు లభించవచ్చునని తెలిసింది. 28 వజ్రాలు లభించాయి. వీటి మొత్తము బరువు 28.3 కారెట్లు.

ఇదే సభ్యుడు వేసిన వేరొక ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ రాయలసీమలోని యెర్రమన ప్రాంతంలో బంగారుకై భారత బంగారు గనుల సంస్థవారు పరిశోధనలు జరుపుతున్నట్లు మంత్రి తెలిపారు. పులివెందల ప్రాంతంలో అస్‌బెస్టాస్‌కై కూడా పరిశోధనలు సాగుతున్నాయి. ఆంకిరెడ్డిపల్లిలో మిన్నపురాయి కొరకు, జంగంరాజుపల్లి, జొన్నగిరిలో రాగి నిక్షేపాల కొరకు త్రవ్వకాలు సాగుతున్నాయి అని మంత్రి వివరించారు.

శ్రీ పి. నరసింహారెడ్డి వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ అగ్నిగుండాలలో రాగి కోసం గనుల పని రీత్యా కార్యక్రమం ప్రకారము సాగుతున్నదని తెలిపారు.

శ్రీ మద్ది సుదర్శనం వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ విశాఖ ఉక్కు కర్మాగారంలో బ్లాస్ట్ ఫర్నేస్‌ల విషయమై త్వరలో నిర్ణయం జరుగుతుందన్నారు.

ఇదే సభ్యుడు వేసిన వేరొక ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ రాయలసీమలోని యెర్రమన ప్రాంతంలో బంగారుకై భారత బంగారు గనుల సంస్థవారు పరిశోధనలు జరుపుతున్నట్లు మంత్రి తెలిపారు. పులివెందల ప్రాంతంలో అస్‌బెస్టాస్‌కై కూడా పరిశోధనలు సాగుతున్నాయి. ఆంకిరెడ్డిపల్లిలో మిన్నపురాయి కొరకు, జంగంరాజుపల్లి, జొన్నగిరిలో రాగి నిక్షేపాల కొరకు త్రవ్వకాలు సాగుతున్నాయి అని మంత్రి వివరించారు.

శ్రీ పి. నరసింహారెడ్డి వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ అగ్నిగుండాలలో రాగి కోసం గనుల పని రీత్యా కార్యక్రమం ప్రకారము సాగుతున్నదని తెలిపారు.

శ్రీ మద్ది సుదర్శనం వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ విశాఖ ఉక్కు కర్మాగారంలో బ్లాస్ట్ ఫర్నేస్‌ల విషయమై త్వరలో నిర్ణయం జరుగుతుందన్నారు.

రాజధానిలో ఉమ్మడిసంస్థల కార్యాలయాలలోని ఆంధ్ర, తెలంగాణా, ఇతర ఉద్యోగుల వివరాలు.

Details of Andhra, Telangana and other employees in joint offices in the Capital of Andhra Pradesh.

ఉమ్మడి సంస్థలు



శ్రీమద్రామాయణము

సుందరకాండ

ప్రథమ సర్గ

శ్రీ యామిజాల పద్మనాభస్వామి

'జయత్యతి బలో రామో
లక్ష్మణశ్చ మహాబలః
రాజా జయతి సుగ్రీవో
రాఘవేణాభి పాలితః'—

సృష్టికర్త హంస వాహనుడై వచ్చి వాల్మీకి ముని సంస్కృత సాహిత్య సృష్టికర్తగా అడిగినా మన్నించి రామచరితను వ్రాయమన్నాడు. 'వాగ్దేవి నీలో వుంటుంది' అన్నాడు, సరస్వతీ చతుర్ముఖుల అనుగ్రహ సంపదను సమృద్ధిగా అనుభవించిన ఆదర్శవంతుడు వాల్మీకి. ఏ అద్భుత ఘటికలో ఆరంభించాడో గాని శ్రీరామునికథ ఎవరు ఏలాగున చెప్పినా వేటికీ అది పర్యవసాన సమ్మోహనముగానే సమాప్తి అవుతూంది. ఆ మహిమ—లేక ఆ ఆకర్షణ వాల్మీకి దివ్యవాక్కులో వున్నదో, 'రామ' అనే భవ్యవర్ణసంపుటిలో వున్నదో — ఏమయినా భారతీయుల ఇతిహాసాలలో క్రీమద్రామాయణం జీవలోకానికి హితకరమైన మన్మథప్రదరపాయనం అనడానికి ఎవ్వరూ సందేహించరు. తథాస్తు!

మోహము, అమ్మీకమూ అయిన శ్రీ విద్య క్షత్రసమన్వయము రామాయణం కనుకనాదని విజ్ఞులు 'శ్రీమద్రామాయణం' అని పేర్కొన్నారు. దానిలో 'సుందరకాండ'—ప్రత్యేక మహిమకలదని విద్వాంసులన్నారు.

సీత వాయిక. శ్రీరాముడు కథానాయకుడు. ఆలాంటి నాయకానాయకులూ, దంపతులూ మానవలోకములో మన్నపతరిం చిన వారెవరో లేరు, అవతరించబోరు. తల్లి దండ్రులూ, లోకమూ చేసిన పేమనరీక్షకూ, అగ్నిపరీక్షకూఆగి,కృతార్థులై లన్నిలోకాలకూ ఆదర్శ దంపతులయినవారు 'సీతారాములు. శైవికతలో 'పార్వతీపరమేశ్వరులు' అనే నమాసం ఎంత అందమైనదో మానవీయ శక్తి 'సీతారాములు' అనే ద్వంద్వ సమాసం అంత అందమైనది. అసిట్యాన్నికి లోనిపోయిన వ్యక్తి మాయకు లోబడినవాడు.వాడే రావణుడు. వానివల్ల ఆ సమాసానికి విప్రలంభంకలిగి అది యింతుపించు చరమావస్థ వరకూ వెళ్లింది. నవవ్యాకరణ పండితుడు, ఏకపాద రుద్రాంశ సంభవుడూ అయిన ఆంజనేయుడు ఆ సమాసానికి సరూపత సంపుటించాడు. తిరిగి అది శ్లేషంగా వుండడమే కాక లోపానికి కూడా శ్లేషంకరమయింది. ఆలాటి దివ్య ప్రభావం వెల్లివిరిసే కాండ 'సుందరకాండ.

ఒక వాయువద్యం ఉదహరిస్తున్నాను. ఆలాంటిది తెలిసినదే —

'పంచాయవంటి మారయు
లంచవత వైరివంటి రాజం గండి
శంకరుని వంటి దైవము
పంకజముఖి సీతవంటి పడతియు కలరే'—

కూరలలో పంచాయ, రాజులలో రాముడు, దేవుళ్లలో శంకరుడు, సుందరాంగులలో (స్త్రీలలో) సీత ముమ్మందు గణింపదగిన వారు.

'అతిరూపవతీ సీతా' — అని సీతాదేవిని విశ్వాతిశాయి అయిన సౌందర్యమూర్తి రాంతగా పేర్కొన్నారు. ఆలాగే రాముడు మానాభువనమోహనుడు.

'పుంసాం మోహనరూపాయ
పుణ్యశ్లోకాయ మంగళమ్' అని

శ్రీరామబుణ్ణి స్తుతించారుతత్వవేత్తలు.ఆలాటి భువనసుందరమూర్తిని శ్రీరామమూర్తిని హనుమ వర్ణించిన విషయం సుందరకాండలో వున్నది కనుక అది సార్థకనామమయింది.

యీ వ్యాసానికి మొదట యిచ్చిన శ్లోకం ఐదుసర్గలలోనిదే. సీతమ్మను దర్శించిన తరువాత రాక్షస వీరులతో యుద్ధానికి తలపడినపుడు హనుమాంతుడు రామలక్ష్మణులూ, వానర రాజయిన సుగ్రీవుడు జయించుగాక! అని వారిని స్మరిస్తూ అంటాడు. ఒకప్పుడు విజయనగరములో జరిగిన ఒక విద్వత్సభలో అధ్యక్ష స్థానమునందున్న మహామహోపాధ్యాయులు తాతా సుబ్బారాయశాస్త్రులవారు పై శ్లోకాన్ని పఠించి 'యిది సుందరకాండ చరమేయిందు, పూర్తి అయిన తరువాత పఠించవలసే శ్లోకం. (ప్రతిదినమూ శుచిగా ప్రాతర్మధ్యాహ్న సాయంసంధ్యాకాలాలలో నీవ్రగబద్ధిగా వదేసిపార్వయిన జపించవలసే మంత్రం— అని సెలవిచ్చారు. శత్రు విజయానికీ, సంఘర్షణమానికీ తేజోవృద్ధికీ యీ శ్లోకం దివ్యమంత్రం— అన్నారు శాస్త్రులవారు.. సుందరకాండపారాయణచేసే వారు ముందు దీనిని చదువుతారు. ఆలాగే దీనిని చదివి పూర్తి చేస్తారు. ఆంధ్ర దేశములో సంప్రదాయం యిలాగే వున్నది.

అన్ని లోకాలనూ ఏడిపించిన రావణుడు హనుమంతుని విక్రమానికి నిర్విణ్ణుడై ఏడవడం ఈ కాండలో ఆరంభమవుతుంది. అంటే అధర్మానికి వెన్నెముక విరిగిందన్న మాట.

ధర్మాన్ని, జీవితాన్నీ ఆదర్శము నుంచీ, అజ్ఞానమునుంచీ రక్షించడానికి అవతరించిన ఈశ్వరుని శక్తి రుద్రాంశలో పుట్టిన మారుతిలో సంక్రమించి విజృంభించినది యీ కాండలోనే. కనక ధర్మవృద్ధినీ, వివేక సంపదనూ కోరేవారికి సుందరకాండ పఠనీయమని శాస్త్రులుగారు ఉపన్యసించారు.

ధర్మమైన కోరికలో సుందరకాండను సంప్రదాయ పద్ధతిలో మూడు అహర్ముల పారాయణ చేసినవారు కృతకృత్యులవుతారని ఆస్తికుల విశ్వాసం. ఈ వెన్నెదంతా ఆస్తికులంటే. దేవుడై, గురువుగాడై అనే 'ప్రబుద్ధులకు' ఎవరూ చెప్పనక్కరలేదు.

సంసారిపరులై నక్లిష్టపరిస్థితులలోపడి దారితోచక, ఉపిరాడక కొట్టుకుంటూన్న వారికి సుందరకాండ పఠనం తరణోపాయం అని పెద్దల మాట.

'ఆశయా బద్ధతే లోకః'— లోకం ఆశకట్టుండి వుంటుంది. . . . అయితే ఆ ఆశ ఏదాన రాకూడదు. స్వకుటుంబానికీ, స్వజాతికీ, స్వదేశానికీ యోగక్షేమాభివృద్ధిగా సంకల్పించి సంప్రదాయ పద్ధతిలో సుందరకాండ పారాయణ చేస్తే సత్ఫలితం కలుగుతుందని సంప్రదాయజ్ఞుల అనుభవాన్ని.

అనగనగా ఒక రాజు. ఆ రాజుకి నలుగురు కొడుకులు. వాళ్ళలో పెద్దవాడు రాముడు— అని అన్నాటప్పుడు చెప్పుకునే కథానాయకుడుకాడు రాముడు. ఉభయులోకాల శ్రేయంకరుడు రాముడు. మాధవ మంత్రమయకనూ, శివసాంకర్యానికీ జీజ్ఞాసమయిన వాటిని ఒక నామముగా చేర్చి కుంగుపుపై ఎసి

'శ్రీరామ రామ రామేతి
రమే రామే మనోరమే
సహస్రనామ తత్తుల్యం
రామనామ వరాననే'— అని శివుడు

అన్నాడు.రామతత్వాన్ని ధ్యానించే శ్లోకం ఒకటి ఉదహరిస్తున్నాను అవధరించండి.

'శ్రీమాయ రామభద్రాయ
రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ
సీతాయాః పతయే నమః'—

రాముడు కులగురువైన వసిష్ఠునకు రాముడు, దశరథునకు రామభద్రుడు, కౌసల్యకు రామచంద్రుడు, విశ్వామిత్రునకు పరబ్రహ్మ (వేధ), ప్రజలకు రఘునాథుడు సీతాదేవికి నాథుడు. . . . . .

నివంచిద గుణమణిహారుడు, రాజకుమారుడు శ్రీరాముడు వేదవేద్యుడైన పరమ పురుషుడు. ఆ జగదీశ్వరుని చరిత వాల్మీకి నోట రామాయణమునా అవతరించింది. ఆ దివ్య చరితలో ఒక్కొక్క అక్షరమే ఎంతో పుణ్యమనిపిస్తుంది. మరి ఆ పరమపురుషుని మహిమను వివరించే సుందరకాండ మను వేరే వివరించాలా?

'వేదవేద్యే పరే పుంసి
జాతే దశరథాత్మజే
వేదః ప్రాచేతసాదాసీత్
సాక్షాద్రామాయణాత్మనా'.

* *

శుక్లాంబరధరం విష్ణుం
శశివర్ణం చతుర్భుజం
ప్రసన్నవదనం ధ్యాయేత్
సర్వ విఘ్నోపశాంతయే.

తెల్లని వస్త్రమును ధరించేవాడు, అంతటనూ వ్యాపించి ఉండేవాడు, చంద్రుని వంటి శరీరచ్ఛాయగలవాడు, చతుర్భుజుడు, ప్రసన్నమైన మోముగలవాడున్ను అయిన గణపతిని అన్ని ఆటంకాలూ పోగొట్టవలసిందని ధ్యానించవలెను.

అంజనా నందనం వీరం
జానకీ శోకనాశనం
కపీశ మక్షహంతారం
వందే లంకాభయంకరమ్.

వతి నెడబాసి లంకలో శోకమూర్తియై ఉన్న సీతాదేవి విజారాన్ని పోగొట్టినవాడు, లంకాశక్తిని జయించినవాడు, రావణుని కొడుకులలో కడపరి వాడున్నూ, శ్రీకూరుడున్నూ అయిన అక్షకుమారుణ్ణి హతమార్చినవాడు, సీతాగ్రగణ్యుడు అయిన ఆంజనేయుని నమస్కరిస్తున్నాను.

ఆపదా మపహర్తారం
దాతారం సర్వ సంపదాం
లోకాభిరామం శ్రీరామం
భూయో భూయోనమామ్యహమ్.

పాపకర్మలవల్లను, గ్రహబాధ దోషమువల్లను వచ్చే ఆపదలను పోగొట్టువాడు, ఐహికము, ఆముష్మికము అయిన సౌఖ్య సంపదను ఇచ్చేవాడు, మనోహరమైన గుణములచే అన్ని లోకములవారిని ఆనంద పరచువాడున్నూ అయిన శ్రీరాముని మాట మాటికీ నమస్కరిస్తున్నాను.

'కూజంతం రామ రామేతి
మధురం మధురాక్షరం
ఆరుహ్య కవితాశాఖం
వందే వాల్మీకి కోకిలమ్.

తీయ మామిడి కొమ్మపై మాధురంగా కూసే కోయిలలాగా కవితా వస్తువుతో శ్రీరామ నామ సంకీర్తనం చేసిన ఆదికవి వాల్మీకికి శ్రేయోస్తు.

* *

తపో రామసీతాయా
ప్రీతయా శృణుతశ్శుభః
ఇయేష పదమన్వేష్టుం
వారణావరితో వశీ.

శాంతవంతుడు ప్రత్యుపకారిన అతు భాత ఉత్సాహవంతుడై తేరి పగవారిని రాసి సాపడే స్వభావముకల ఆంజనేయుడు రావణుడెత్తుకొని పోయిన సీతాదేవి ఉనికి తెలుసుకోడానికి వారణాలనే దేవనాయకులు నంచరించే ఆకాశమార్గాన వెళ్లాలను కున్నాడు.

(వారణులు దేవజాతివారు. పైగా గాయకులు. రాక్షసుని దుష్టచేష్టలు తెలుసుకో గలరు. ఏవో పాటలు పాడుతూ సీతమ్మ ఉండే ప్రదేశం ఆ పాటలలో ఇమిడ్చి పాడవచ్చు. కనక ఆకాశమార్గాన వెళ్లితే తన ప్రయత్నం సఫల మవుతుందనుకున్నాడు హనుమ.)

ఈ శ్లోకమునందు నిగూఢమైన అర్థాన్ని సంప్రదాయజ్ఞులు ఇట్లా చెప్పారు:—

ఆంజనేయులు ఆచార్యుడు, ప్రకృతి సీత. పురుషుడు రాముడు. మాయ— లేక అజ్ఞానం రావణుడు. మాయాబలము వల్ల పురుషునకు దూరమై పోయిన ప్రకృతిని పెదకి పురుషుని దగ్గర— లేక అసలు తెలిసి చైతన్యమును కలిగించి శాంతస్థితికి ప్రకృతిని తీసుకుని రావడమనే పనిని చేసినవాడు ఆంజనేయుడు. ఆ పనికి ఆరంభం ఈ శ్లోకం. . . . దీనినిబట్టి సుందరకాండ జీవలోకానికి ఆనివేకాన్ని పోగొట్టి ఆత్మజ్ఞానాన్ని కలిగిస్తుందని ఆధ్యాత్మికతత్వవేత్తలు చెప్పున్నారు. ఇదే సందర్భములో కదివే శ్లోకం ఈ సుందరకాండలోనిదే యీ క్రింద ఇస్తున్నాను. దీనిని పారాయణ చేసేముందు, ముగిసిన తరువాత కుమ్మారు చదవడం సంప్రదాయం.

'జయత్యతి బలో రామో
లక్ష్మణశ్చ మహాబలః
రాజా జయతి సుగ్రీవో
రాఘవేణాభి పాలితః'

శస్త్రాస్త్ర విద్యలో అత్యుత్తమిలో అతి బలుడైన శ్రీరాముడు జయించుగాక. మహాబలుడైన లక్ష్మణుడు జయించుగాక. రాముని పంచన్నణలో వానరరాజైన సుగ్రీవుడు జయించుగాక:— కథా సందర్భాన్ని అనుసరించి యీ శ్లోకం వచ్చిన చోట దీని అంతర్థం వివరిస్తాను.

—సశేషం

పాఠకులలేఖలు

"రమణశ్రీకొకసమాధానము"

ఆర్యా! ది. 29.11.72 న రమణశ్రీ గారు ప్రకటించిన లేఖలో 'తెలంగాణ వారు అసలు తెలుగువారేనా? అనిప్రశ్నం ఘట నిగ్గుచేటు. బ్రతుకు తెరువుకొరకై తెలంగాణాకు వలసవచ్చి, లద్దెయింటిలో ఉంటూ "ఇట్లు వాస్తవ్య"మని వాదించే మొండివాదంగా ఉన్నది. తెలంగాణాప్రాంతంలో దొంగముల్కీ సర్టిఫికెట్టుతో ఉద్యోగాలు సంపాదించి, హాయిగా మేస్తూ తిన్న ఇంటివాసాలు లెక్కచెప్పే తత్వము, తల్లిపాలుత్రాగి తల్లిరొమ్ము గుద్దెడి బానిసగా వీరి స్వభావము వెల్లడియగుచున్నది.తెలంగాణావారికి సంస్కృతియే లేదన్నారు. స్వస్వమైన తెలుగు మాట్లాడటమే రాదన్నారు. వీరు వ్రాసిన లేఖలో 'నిజరూపిస్తానీ' అనే పదంలోనే వీరి తెలుగు భాషా పాండిత్యం కనబడుతున్నదిగదా! తమ బ్రతుకు తెరువుకోసం తెలంగాణాలో తిష్టవేసి "మాఆంధ్రుల గొప్పవారు., మా సంస్కృతి గొప్పది" అని స్వోత్కర్ష చేసుకుంటూ ప్రగల్భములు పల్కుట వింతగానున్నది. నేడు యావదాంధ్రదేశంలో ఆదాల గోపాలమునకు అత్యంత ప్రియమైన చలన చిత్రములోని పాట లెవరు రచించారు? నవయుగ కవితా శరధి శ్రీ దాశరథి ఎక్కడివారు? అభినవ పోతన, కవికోకిల వానమామలై వరదాచార్యులే (పాంతమువారు? మధురకవి శ్రీ సి. నారాయణరెడ్డిగారి గేయాలరుచి ఆస్వాదించని వారెవరు? లేఖరచయితగారు తెలుగువారిని సంస్కృతి లేనివారనుటలో పోతవాది 'సత్యశీంద్రుడు నమానించినట్లే! లేఖకునకు చారిత్రక జ్ఞానమున్నట్లు కనిపించుట లేదు. కాకతీయులనాటి ప్రాలవం గురించి గని వీరికి ఏపాటి సంస్కృతి పరిజ్ఞానమున్నట్లు? పొరుషానికీ, సంగీత సాహిత్య శిల్ప నంపదకు అలవాలమైన తెలంగాణమును, తెలంగాణపౌరులను అవమానించుట కేవలము వీరి అమాయాగ్రస్త బుద్ధికి నిదర్శనము. వా రన్నట్లు తెలంగాణేయుల దైనందిన భాష ఉరుదూ సంపర్కంతో సంకరమైతే, వారి భాష,ఆంగ్ల భాషాసాంకర్యముతో కూడినదికాదో? వారి ఇట్టి కువిర్యలే ఆంధ్రులయెడ తెలంగాణా వారి పాదయాత్రకి అందుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. పుష్యమీ నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం:— వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు. దైవకార్యాలు నెరవేరతాయి. పుర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య:— ఇదివరకు మీకు అందోళన కలిగించినవ్యవహారాల్లో అనుకూలతలభిస్తుంది. విద్యా సైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. ఉత్తరా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

తులు:— ఈదినం మీ కార్యక్రమాల్లో వ్యతిరేక పరిస్థితియేర్పడుతుంది. ఆందోళనకు గురికాగలరు. ప్రయాణాలు వాయిదా పడతాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది. స్వాతీ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం:— మీకు ముందుండు ఉపయోగించగల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలినవారి కంటే బాగుంటుంది.

ధనుస్సు:— ఇతరుల నిమిత్తం మీరు శ్రమపాందవలసివస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. అనవసరమైన సందేహాలు కలుగుతాయి. మూలా నక్షత్

విజయవాడ సభ

(2 వ పేజీ తరువాయి)

శ్రీ సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ సి. ఆర్. సి. కాల్పుల్లో మరణించినవారికి జోహార్లు అర్పిస్తూ మరణించినవారికి సానుభూతిగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అంతకు ముందు ఉపముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ఈ సమావేశానికి హాజరైన వారికి హృదయపూర్వకమైన స్వాగతం పలికారు.

అయిదుగురు ఎం. పి. లతంతి

విజయవాడ, డిసెంబరు 17 : కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ఈ సమావేశానికి హాజరైన వారికి స్వాగతం చెప్పారు.

శ్రీ ఎ. సత్యనారాయణ, కోదండరామిరెడ్డి, ఎమ్. టి. రాజు, నరసింహారెడ్డి, అందోనిరెడ్డి ఈ 5 గురు ఎమ్. పి. లు, ఢిల్లీ నుంచి నేడిక్కడకు ఒక తంతిషన్తూ సమావేశం తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ఉంటామని వాగ్దానం చేశారు. శాసన సభ్యులు శ్రీ లిప్స్వామి, మదనపల్లనుంచి అనుమాయమ్ము దర్శి శ్రీ డి. రాజగోపాలరెడ్డి, శాసన మండలి సభ్యులు శ్రీ మతి కవుల కుమారి పై విధంగా తెలియచేస్తూ తంతి ఇచ్చారు.

ఊరేగింపులు

సంగం జాగర్లమూడి తదితర ప్రాంతాలనుంచి వేలాది సంఖ్యలో జనం జై ఆంధ్ర నినాదాలు, జై ఆంధ్ర పతాకాలతో పూరేగింపుగా కాంగ్రెస్ ఆఫీసు కూడలికి చేరుకుంటున్నారు. ఆ ప్రాంతంలో జనం కొన్నివేల సంఖ్యలో ఉంటారు. ప్రత్యేక ఆంధ్ర నినాదాలు నిరంతరం వినవస్తున్నాయి.

ఆంధ్ర ప్రాంతం మంత్రులు, శాసన సభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్‌లు, శాసన మండలి సభ్యులు సమావేశానికి నేటిమధ్యాహ్నం 1 గం.కి ఇక్కడ ఆంధ్రరత్న భవనంలో సమావేశమైనారు.

ఈ సభకు ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్రరత్న భవనానికి దారితీసే అన్ని రోడ్లను పోలీసులు మూసివేసి ఒక్కో ఆహ్వానితులు వచ్చేందుకు వీలుగా ఒకటేవు మార్గం తెరిచి ఉంచారు. ఆహ్వానితులను, బాడీలు ఉన్న కార్యకర్తలను మాత్రమే రానిస్తున్నారు.

ఏలూరురోడ్డు కాంగ్రెస్ ఆఫీసు కూడలిలోను నటరాజహోటల్ వద్ద ప్రకాశంరోడ్డు కూడలిలోను 144వ సెక్షను అమలులో ఉన్నప్పటికీ వేలాది జనం రోడ్డు ఇరు ప్రక్కల నిలబడి మంత్రులు ఇతర ప్రముఖులు వచ్చినప్పుడల్లా జైఆంధ్ర నినాదాలు మిన్నముట్టేట్లు చేస్తున్నారు. ముఖ్యంగా శ్రీ బత్తిన సుబ్బారావు వచ్చినప్పుడు బత్తిన ఉండాలి అనే నినాదాలు మారుమ్రోగాయి. నందిగామ శాసన సభ్యుడు శ్రీ వసంత నాగేశ్వరరావు, శ్రీ పీటర్‌పాల్ వచ్చినప్పుడు జనం వారిని భుజాలమీద ఎక్కించుకుని వూరేగించారు. జైఆంధ్ర నినాదాలు చేశారు. పోలీసులు చాలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

శ్రీయుతులు జి. ఎస్. రాజు, చనుమోలు వెంకట్రావు, పాలడుగు వెంకట్రావు, సుంకర కనకారావు, బ్రహ్మేశ్వరరావు ప్రభృతులు గేటు వద్ద ఉండి ఆహ్వానితులను ఆహ్వానిస్తున్నారు.

మంత్రుల సమాలోచనలు

ప్రధాని పంచసూత్ర పథకానికి నిరసనగా రాజీనామా చేసిన 9 మంది మంత్రులు నేటి మధ్యాహ్నం కెనాల్ గెస్టుహౌస్‌లో శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన సమావేశమైనారు. తమ భావి కార్యక్రమాన్ని గూర్చి చర్చించారు. దాదాపు 3 గంటల పాటు ఈ సమావేశం జరిగింది. సమావేశ సంతరం ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్ర రత్నభవనం సమావేశంలో మా నిర్ణయాన్ని రేపు కాలం 4.30 గంటలకు ప్రకటిస్తామని తెలియజేశారు.

పార్లమెంటులోని ఆంధ్ర కాంగ్రెస్ సభ్యుల విజయవాడ సమావేశానికి వెళ్లదల్చిన పార్టీ అధ్యక్షులు శ్రీ శంకర్‌దయాల్‌శర్మ అభిప్రాయపట్టు తే దిక్కడ తెలిసింది. ప్రధాని లేవు పార్లమెంటులో చట్ట ప్రవేశపెడుతున్నారని, ఈ రోజు ఎమ్. పి. లతో మాట్లాడుతామన్నారని, ఎవరు ఢిల్లీ వదలి వెళ్ళకూడదని విప్ జారీ అయినట్లు, అందుచేత శ్రీ కామ్మారెడ్డి సూర్యనారాయణ ఒక్కరే ఈ సమావేశానికి వచ్చినట్లు తెలుస్తోంది. శ్రీ దశరథరామిరెడ్డి వస్తున్నట్లు తెలిసింది.

సభకు హాజరైన సభ్యుల పేర్లు

విజయవాడ, డిసెంబరు 17 : ఆంధ్ర ప్రాంతంనుంచి కాంగ్రెస్ శాసన సభ్యులు నేటి సమావేశానికి హాజరయినారు :

కృష్ణా జిల్లా

శ్రీయుతులు పి. లక్ష్మణరావు, పిన్నింటి మహేశ్వరరావు, కటారి సత్యనారాయణ, కాసాని వెంకటరత్నం, అక్కినేని భాస్కరరావు, చనుమోలు వెంకటరావు, కోటరామయ్య, వసంత నాగేశ్వరరావు, మంగళారామ్మ, కలపాల సూర్యప్రకాశరావు పి. వెంకటరావు.

గుంటూరు జిల్లా

గద్దెరత్నయ్య, పేటర్‌పాల్, దండేటిపుల్లారెడ్డి, జాంధరుగోపాలరెడ్డి, బాబ్జానత్యనారాయణ, పదిమిల్లిసాదేగం, విజయరామారావు. జై. వెంకటాచారి, రోశన్న, భాగయ్యచౌదరి, ఆదంసాహెబ్ ఎస్. సి.

ఒంగోలు

ఆకేటిపోలయ్య, రామిరెడ్డి, రాపటి ప్రకాశం, బుల్లిరెడ్డి, ఎం. నారాయణరావు.

కర్నూలు

మద్దూరు సుబ్బారెడ్డి, ఇ—శేషన్న, రసూల్‌ఖాన్, కమాదన్న, ఎస్. ఎ. సుబ్బారెడ్డి బి. వి. సుబ్బారెడ్డి, మునిస్వామి.

కడప

బసిరెడ్డి, కె. ఎస్. సుబ్బారావు, జి. రంగారెడ్డి, జి. శ్రీరాములు, టి. నరసింహారెడ్డి (ఇం.).

అనంతపురం

తల్లాసుబ్బారాయుడు, చిదంబరరెడ్డి ఎం. ఎల్.సి., పీరప్ప మునుస్వామప్ప, అనంతవెంకటరెడ్డి.

పశ్చిమగోదావరి

జి. సత్యనారాయణమూర్తి, నోటపల్లి నరసింహారావు, రామమోహనరావు, కనుపూరు, కర్రిండి విజయనరసింహరాజు, మూర్తిరాజు, శ్రీ జి. వెంకన్న జ్వరంవల్ల రాలేకపోయారు. కొన్నారెడ్డి ఎం.పి.

తూర్పుగోదావరి

కుడిపూడి ప్రభాకరరావు, నల్లా వెంకటరావు, బత్తిన సుబ్బారావు, నెడ్డం మల్లిక్ఖార్జునరావు, పద్మనాభం, రత్నబాబు, కె. రామచంద్రరావు జోగారావు, పై. సూర్యనారాయణమూర్తి, శ్రీ రామకృష్ణ, చౌదరి, సం. వి. సుబ్బరాజు, బోగిరాజు.

విశాఖ

పద్మనాభరాజు, గంట్యాడనూరయ్యనారాయణ పాలవెల్లి, అప్పలదొర, సాగి సూర్యనారాయణ రాజు ఇంకా ముగ్గురు.

శ్రీకాకుళం

జెన్నిముత్యాలు, కృష్ణారావు, రుక్మిణమ్మ, వి. సరోజనమ్మ, వి. కృష్ణమూర్తి నాయుడు ఎం. ఎల్. సి.

నెల్లూరు

శ్రీదశరథరామిరెడ్డి, కో. వెంకటసుబ్బయ్య వస్తారని తెలిసింది.

కడప, శ్రీకాకుళం,అనంతపురం, కర్నూలు జిల్లాపరిషత్ చైర్మన్‌లు మినహా మిగతా 8 జిల్లా పరిషత్ కౌన్సిల్‌లు వస్తారు. ఇంకా 28 మంది శాసన మండలి సభ్యులు (కాం) వస్తారు.

తిరంగా పట్టుకొని నినాదాలు చేస్తున్న.

4 వ తరగతి సిబ్బంది

మరో 10 రోజుల సమ్మెకు నిర్ణయం

విజయవాడ, డిసెంబర్ 17 : ఈ నెల 16వ తేదీతో అంతమయ్యే తమ సమ్మెను మరో పది రోజులపాటు సాగిస్తూ ఆంధ్రప్రదేశ్ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్రసంఘం కార్యవర్గం గుంటూరులో సమావేశమై తీర్మానించింది. ఈ తీర్మానాన్ని నేడిచ్చట పత్రికలకు విడుదల చేశారు.

రాష్ట్రంలోని 30 వేల మంది నాల్గవ తరగతి ఉద్యోగులు కేంద్ర సంఘం పిలుపు ప్రకారం 16 రోజుల సమ్మెను జయప్రదం చేసినందుకు అభినందనలు తెలియజేశారు. ముల్కీ వ్యవహారంపై ఏ నిర్ణయైన ఏర్పడ్డాక ప్రభుత్వం రాజీనామా, సామాన్య కార్యక్రమాలు కొనసాగిస్తూ ఈ పోరాటంతో తమకు త్యాగాలు చేయడానికి సిద్ధం కావాలంటూ సమ్మె పొడిగింపు నిర్ణయం చేశారు.

ముల్కీ నిబంధనవల్ల ఎక్కువగా నష్టపడే గెజిటెడ్ ఉద్యోగులు సమ్మెలో పాల్గొనేందుకు వీరు రమ నిర్ణయాన్ని వ్యక్తం చేశారు. అందరితో పాటు వీరు కూడా ఈ ఆందోళనంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

పాలప్రాజెక్టులో సమ్మెల నిషేధం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 17: హైదరాబాదు, విజయవాడలోని సమగ్ర పాల పథకానికి, జిల్లాలలో ఇతర పాల సరఫరాలకు సంబంధించిన అన్ని సర్వీసులలోను సమ్మెలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిషేధించింది.

డిసెంబరు 21 న ఆర్. టి. సి. సనివారి సమ్మె

విజయవాడ, డిసెంబరు 17 : కేంద్ర సంఘము పిలుపునందుకుని కృష్ణా జిల్లా అన్ని డిపోల కార్యకర్తలు శ్రీ కాకాని రామమోహనరావు అధ్యక్షతన విజయవాడలో సమావేశమై 21వ తేదీన ఒకరోజు సమ్మె చేయుటకు ఏకగ్రీవముగా తీర్మానించారు. ఈ సందర్భములో సమ్మెను జయప్రదము చేయుటకు ఈ క్రింది సంఘాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీ వి. వి. స్వామి (బందరు డిపో) శ్రీ ఎస్. పిచ్చయ్య (విజయవాడ) శ్రీ ఆర్. ఆర్. కె. మూర్తి (గుడివాడ) శ్రీ పై. లక్ష్మారావు (నూజివీడు) శ్రీ సి. సీతాపతి (తిరువూరు) శ్రీ సి. సీతారామయ్య (జగ్గయ్యపేట) శ్రీ ఎ. వెంకటేశ్వరరావు (స్టోర్సు), సర్కుక్షాపు, విజయవాడ) కార్యాచరణ కమిటీగా,లూ కమిటీకి కన్వీనరుగా శ్రీ వి. సన్నయ్యను ఎన్నుకొన్నారు. ఈ సభలో శ్రీ రామమోహనరావు ఆర్. టి. సి. సూపర్‌వైజర్స్ అసోసియేషన్ వారిని కూడా పై సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ఇతర కార్మిక సంఘాలను, విద్యార్థులను, ఎస్. జి. వో. లను, డాక్టర్లను, లాయర్లను, ప్రయాణికులను ఆరోజు సమ్మెలో ఆర్. టి. సి. కార్మికులకు పూర్తి సహకారమిచ్చి సమ్మెను జయప్రదం చేయాలని కోరుతున్నారు.

మున్సిపల్ సిబ్బంది సమ్మె జయప్రదం

విజయవాడ, డిసెంబరు 17 : మున్సిపల్ ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘం విజ్ఞప్తి ననుసరించి నేడు ఆంధ్ర ప్రాంత మంతటా మునిసిపల్ ఉద్యోగులు జరిపిన సమ్మె విజయవంతమైందని, మున్సిపల్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ కె. బి. గుప్తా తెలిపారు.

సంయుక్త కార్యాచరణ సంఘం రేపటి 19వ తేదీన విజయవాడలో సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తుంది.

జిల్లా కలెక్టర్ పై ఎన్. జి. వోల విమర్శ

కడపజిల్లా కలెక్టరు శ్రీ చంద్రమౌళి లాను ఒక రాజకీయ నాయకుడివలె వ్యవహరిస్తూ రెచ్చగొట్టే ప్రకటనలను చర్యలను చేస్తున్నందుకు జిల్లా ఎన్. జి. ఓ. ల సంఘం అధ్యక్షుడు ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. ప్రధాని పంచవర్ష పథకాన్ని ఉద్యోగులు వ్యతిరేకిస్తే ఉద్యోగులు తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని జిల్లా కలెక్టరు ఉద్యోగులను బెదరించినట్లు కూడా ఆయన అన్నారు.

ఒక రాష్ట్రంలో అసమానతలు విస్తృతంగా కొనసాగుతున్న ఇప్పటి పరిస్థితులలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేసి తీరాలని శ్రీ ఎన్. బాలిరెడ్డి, శ్రీ ఎన్. సాంబు బాబా, శ్రీ సి. విజయకుమారరెడ్డి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

రాజోలు పి.డబ్ల్యు.డి. సిబ్బంది సమ్మె

రాజోలు, డిసెంబరు 17 : సెంట్రల్ జిల్లాలోని పి. డబ్ల్యు. డి. శాఖకు చెందిన సూపర్వైజర్లు, ఇరిగేషన్ గుమాస్తాలు లాక్ సూపరింటెండెంట్లు, లాక్ కళాసీలు, ఛానల్ ఎసరాన్స్ మొదలైన యావన్మంది 12 వ తేదీనుంచి ఎస్. జి. ఒ. లకు మద్దతు సమ్మె ప్రారంభించారు. వీరి ఈ సమ్మెవల్ల డెల్టాలో రెండవ పంటకు దెబ్బతగులుతుందని రైతులు భయపడుతున్నారు. వర్తకులు తమ వ్యాపారం నష్టపడుతుందని భయపడుతున్నారు. రాజోలు లక్ష్మీపురం నగరం సివిల్ అసిస్టెంట్ సర్జన్లు 3 వ రోజుగా సమ్మె చేస్తున్నారు. రాజోలు తాలూకాలో 360 మంది ఉద్యోగులలో ఒకేఒక్కరు ఆఫీసుకు హాజరైనారు. స్వ.వి.

ఉద్యోగ సంఘాల ఆరోపణ

తెలంగాణాలో ఉద్యోగులపై ఆంధ్ర అధికార్ల అక్రమ చర్యలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, డిసెంబరు 17 : తెలంగాణా ప్రాంతంలోని ఉద్యోగులను ఆంధ్ర అధికారులు అణచివేస్తున్నారని, ప్రభుత్వం కూడా ఉద్యోగులపట్ల అణచివేత వైఖరినే అవలంబిస్తున్నదని తెలంగాణా ఉద్యోగుల కార్యాచరణసంఘం సమావేశకర్త శ్రీ కె. రామకృష్ణారెడ్డి, మరో 8 మంది కలిసి ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

తెలంగాణా జిల్లాలలోని ఆంధ్ర ప్రాంతానికి చెందిన కలెక్టరు, పోలీసు సూపరింటెండెంట్లు తెలంగాణా ఉద్యోగులపట్ల అక్రమంగా ప్రవర్తిస్తున్నారని తెలంగాణా ఉద్యోగులపట్ల తప్పుడు కేసులు పెడుతున్నారని, ఇలా కేసులు ఆధారంగా తెలంగాణా ఉద్యోగులను ప్రభుత్వం అరెస్టు చేస్తున్నదని వారు విమర్శించారు. ఈ ప్రకటనపై సంతకాలు చేసిన మిగిలిన 8 మంది పేర్లు : శ్రీయుతులు నందర్‌సింగ్ (తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్ సంఘంకార్యదర్శి), రాజలింగం (తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్లసంఘం సంయుక్త కార్యదర్శి), బస్వీలాల్ (తెలంగాణా ఎన్. జి. వో. సంఘం ప్రధాన కార్యదర్శి), జి.వి. కృష్ణారెడ్డి (తెలంగాణా ప్రభుత్వ, పంచాయితీరాజ్య ఉపాధ్యాయుల సంఘం ప్రధానకార్యదర్శి), కె. అనంతరెడ్డి, హైదరాబాద్ ఇంజనీర్సంఘం అధ్యక్షుడు), ఆర్. రాజగోపాల్ (హైదరాబాద్ ఇంజనీరింగ్ సంఘం ఉపాధ్యక్షుడు), బి. నోబయ్య (తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు), పద్మారావు (తెలంగాణా కొత్త ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి).

నల్గొండ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ మెట్టుపల్లెడ్డి అరెస్టు జరుగుటపై తమప్రకటనలో వీరు తీవ్రంగా నిరసించారు. ఆయన అరెస్టుకు నిరసనగా 14వ తేదీన తెలంగాణా ఉద్యోగులందరూ కార్యాలయాలను బహిష్కరించి పూరేగింపు జరిపారు.

వరంగల్‌లో టి. బి. ఆస్పత్రిలో పని చేసే ఉద్యోగి శ్రీ సర్వార్‌హుస్సేన్‌ను అరెస్టు చేశారు. దీనికి నిరసనగా ఉద్యోగులు పూరేగింపు జరిపారు. నగరంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘాధ్యక్షుడిని బాగా కొట్టాడు. దాంతో పట్టణంలో పెద్ద నిరసన పూరేగింపు జరిగింది అని వారు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

—o:o—

"గెజిటెడ్ ఆఫీసర్లకు గుంజాటన తగదు"

రామకృష్ణారావు విజ్ఞప్తి

జగ్గయ్యపేట, డిసెంబరు 17 : గెజిటెడ్ ఆఫీసర్లు గుంజాటన మానాలని, ప్రస్తుతం సాగుతున్న ఆందోళన విషయంలో ప్రేక్షక మాత్రులుగా ఉండి పోరాదని, ఆంధ్ర ప్రదేశ్ ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. కె. రామకృష్ణారావు నేడు విజ్ఞప్తి చేశారు.

జగ్గయ్యపేట తాలూకా ఎన్. జి. వో.ల సంఘం నేటి సాయంత్రం యిక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, ప్రభుత్వ చర్యలు, తాత్కాలికమైన అసమర్థతలకు ఉద్యోగులు బలిపోరాదని ఆయన చెప్పారు. సమ్మె చేస్తున్న ఉద్యోగులపై మూకుమ్మడిగా చర్య గైకొనడం ప్రభుత్వానికి సాధ్యం కాదనిలుపుతాన అన్నారు.

ఆంధ్రుల మనుగడ హక్కుల కోసం ప్రస్తుత ఆందోళన సాగుతున్నదని ఆయన చెప్పారు. ఎన్. జి. వో.లు చరిత్రాత్మకపాత్ర నిర్వహిస్తున్నారని చెబుతూ వారికిప్పుడు చీలాలు రాక పోయినా, తమ సేవలకు భవిష్యత్తులో పురస్కారాలు పొందుగలరని ఆయన పేర్కొన్నారు. తాత్కాలిక సిబ్బందిని బర్తరఫ్ చేయడం జరగదని ఆయన హామీలు ఇచ్చారు. ఆందోళన ఆగగనే, కొద్ది రోజుల్లో శుభదినం దిద్దుకుంటుందని ఆయన స్పష్టంగా చేశారు. (స్వ. వి)

వైద్యసౌకర్యాలలో తెలంగాణా పట్ల ప్రభుత్వ పక్షపాతం

ఆంధ్రసివిల్ అసిస్టెంట్ సర్జన్‌లసంఘం విమర్శ

("స్వకీయ విలేఖరి")

విశాఖపట్నం, డిశంబరు 17 : తెలంగాణా ప్రజలకు వారి ఆదాయంతో నిమిత్తం లేకుండా జనరల్ వార్డులలో ఉచిత చికిత్స చేయడం జరుగుతోంది కాని నెలకు రు. 90 ఆదాయం మించిన ఆంధ్రులు చికిత్సకు, కొన్ని పరీక్షలకు కూడా డబ్బు చెల్లించవలసి వస్తున్నదని ఆంధ్రసివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల సంఘం ప్రకటించింది.

సమ్మె ప్రారంభించిన ఆంధ్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల తరఫున వారి సంఘం యీ క్రింది ప్రకటన చేసింది. ఆంధ్రమంతా వెళ్ళిన డాక్టర్లు సమర్థవంతంగా మధ్య ఆంధ్ర, తెలంగాణా విభేదాలను ఎంతమాత్రం చూపడం లేదు.

తెలంగాణా ప్రజలకు వారి ఆదాయంతో నిమిత్తం లేకుండా జనరల్ వార్డులలో ఉచితంగా చికిత్స చేయడం జరుగుతోంది. కాని నెలకు రు. 90 ఆదాయం మించిన ఆంధ్రులు చికిత్సకు, కొన్ని పరీక్షలకు కూడా డబ్బు చెల్లించాలి. ఒకే రాష్ట్రంలోని రెండు ప్రాంతాల ప్రజలలో ఇది నిస్పక్షపాతమా కాదా? ముల్కీ నిబంధనలను సవరించబడిన రూపంలో అమలు చేసినా రాష్ట్రంలోని వైద్య సిబ్బందిలో వివక్షత చూపడం కాగలదు. ఇది ప్రాథమిక హక్కులకు విరుద్ధం కాదా? అందుచేత మాకు కలిగే అన్యాయాలకు నిరసనగా మేము సమ్మె ప్రారంభించాం. మా పట్ల వివక్షత చూపుతున్నప్పటికీ, అవసరమైన వారికి చికిత్స చేసేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది."

కడపజిల్లాలో డాక్టర్ల సమ్మె

కడపజిల్లాలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ సంఘం విభాగాన్ని ఈ మధ్య ఏర్పాటు చేశారు. ఈ విభాగం అధ్యక్షుడిగా శ్రీ టి. సి. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడుగా శ్రీ ఎం. వేణుగోపాలరెడ్డి, సి. శేషగిరి, కార్యదర్శిగా శ్రీ ఎం. చంద్ర ఖర్, సంయుక్త కార్యదర్శిగా శ్రీమతి జి. సరిమళ, కార్యవర్గ సభ్యులుగా శ్రీమతి ఎన్. భ్యామల శ్రీ శ్రీహరి, శ్రీ రామచంద్రయ్య, ఎ. ఆదినారాయణరెడ్డి ఎన్నికయ్యారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల సర్వసభ్య సమావేశం సంయుక్త సభకాన్ని త్రోసి పుచ్చింది. రాజధానిలోని అసుపత్రులను మొత్తం రాష్ట్రవాసులందరికోసం నిర్మించడంవల్ల వాటిని ఉమ్మడి సంస్థలుగా ప్రకటించాలని కోరారు.

కడపజిల్లాలోని జిల్లా హెడ్‌క్వార్టర్స్ ఆసుపత్రిలోను, తాలూకా ఆసుపత్రులలోను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను పని చేస్తున్న 80 మంది డాక్టర్లు నిన్నటినుంచి సమ్మె ప్రారంభించారు.

ఆంధ్ర తాత్కాలిక ఉద్యోగుల నాయకుల విజ్ఞప్తి

సత్వరమే రాష్ట్ర విభజనకు చర్యలు

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, డిశంబర్ 17 : ముఖ్యమంత్రి ఇటీవల ఢిల్లీ నుంచి తిరిగి వచ్చాక చేసిన ప్రకటననుబట్టి, ఆంధ్ర ప్రజలకు సంతృప్తి కలిగించగల పరిష్కారాన్ని తెలిసి ప్రధాని ప్రతిపాదించలేదన్న సంగతి స్పష్టమవుతోందని ఆంధ్ర తాత్కాలిక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ప్రసాదరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సూర్యనారాయణ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిమూడు ఉద్యోగాలలోను రెండింటిని లంబ్రాల కోసం కేటాయించి వుంచినంత కాలం 2:1 నిష్పత్తి అనబడేది అభూత కల్పన కాగలదని వారు అన్నారు.

ఆంధ్రుల భవిష్యత్తు అంధకార బంధురంగా ఉన్నదని, ఆంధ్రుల ప్రయోజనాలు ఒక్క ప్రత్యేక రాష్ట్రంలో మాత్రమే పరిరక్షించబడగలవనే అభిప్రాయం ప్రతి ఒక్కరికీ కలుగుతుందని వారు చెప్పారు. ఉభయ ప్రాంతాల ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోరుతున్నందువల్ల ఆంధ్రుల ప్రాథమిక హక్కురాలు వారి సొంత రాష్ట్రంలో పరిరక్షించబడాలంటే రాష్ట్రాన్ని విభజించడానికి కేంద్రప్రభుత్వం నిర్దిష్టమయిన చర్యలను తీసుకోవాలని వారు సూచించారు.

ఆంధ్రుల ప్రయోజనాల పరిరక్షణ కోసం 9 మంది ఆంధ్ర మంత్రులు తీసుకొన్న నిర్ణయాన్ని వారు అభినందించారు. మిగతా ఆంధ్రమంత్రులు కూడా ఇదే వైఖరిని అవలంబించాలని కోరారు.

ఆర్. టి సి కి రు. 95 లక్షల నష్టం

ముల్కీ వ్యతిరేకాందోళనలో

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 17 : ఆంధ్ర ప్రాంతంలో ముల్కీ వ్యతిరేకాందోళన సందర్భంగా సుమారు 50 శాతం బస్సులు అటకాయించబడినవని బస్సుల ధ్వంసంవల్ల రు. 60 లక్షలు, ఇతర విధాలుగా రు 35 లక్షలు, ఆర్. టి. సి.కి నష్టం వచ్చినదని తెలియవచ్చింది.

కొన్ని జిల్లాలలో ఆర్. టి. సి. బస్సులు అసలు నడపడమేలేదని కూడా తెలియవచ్చింది. జిల్లా కలెక్టర్‌లు ఆదేశాలకు అనుగుణంగా ఆంధ్ర జిల్లాలలో బస్సులు నడుస్తున్నవి.

ఆందోళనకారులు ఆర్. టి. సి. బస్సులను బంధించి వేస్తున్నారని నిన్న నెల్లూరు, అనంతపురంలలో ఆందోళనకారులు బస్సులను వశం చేసుకుని తమ ఆందోళన ప్రయోజనాలకువినియోగించుకున్నట్లు సమాచారం వచ్చిందని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు. నెల్లూరులో బస్సులకు జైఆంధ్ర న్యూపులను అంటించారు.

—o:o—

గుడివాడలో పాల ప్రాజెక్టు సిబ్బంది సమ్మె

గుడివాడ, డిసెంబరు 17 : గుడివాడ పాలప్రాజెక్టు అనుబంధ సంస్థలలో పనిచేసే అత్యవసర ఉద్యోగులు సుమారు రెండువేల మంది మూకుమ్మడి క్యాజువల్‌లీవ్" పెట్టి ముల్కీ వ్యతిరేక నినాదాలు చేస్తూ ప్రత్యేక ఆంధ్ర కోరుతూ 15 లారీలో పెద్ద పూరేగింపు జరిపారు.

వీరు పశ్చిమగోదావరి జిల్లా భీమడోలు నుంచి బయలుదేరి ఏలూరు,హనుమాన్ జంక్షన్‌ల మీదుగా గుడివాడవచ్చి, భీమవరం గుడ్లవల్లేరు పామర్రు, మచిలీపట్నం, వీరంపేటకుల వరకు పూరేగింపు జరిపారు.

ఈ ఉద్యోగులందరు పై కేంద్రములలో పని చేస్తున్నారు. వీరు మూకుమ్మడి సెలవులుపెట్టినందువల్ల లక్షా ఏబైవేల లీటర్ల పాలసేకరణ, లక్షలీటర్ల పాలు అమ్మకం నేడు జరగలేదని వారి ప్రతినిధి తెలియజేశారు.

—o:o—

వరంగల్ లో హౌస్‌సర్జన్‌ల అరెస్టు

వరంగల్, డిసెంబరు 17 : ఇక్కడ మహాత్మాగాంధి మెమోరియల్ ఆస్పత్రిలో అప్రెంటీస్ సర్జనుగా పనిచేస్తున్న విద్యార్థి నాయకుడు డాక్టరు మురళీధరరెడ్డిని ఆంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టుచేసి వరంగల్ సెంట్రల్ జైలులో నిర్బంధించారు.

నిన్న కొనమకొండలోను, ఇక్కడ 144 సెక్షను ధిక్కరించినందుకు 46 మంది విద్యార్థులను అరెస్టు చేశారు. ప్రత్యేకతెలంగాణా కావాలంటూ ఈ విద్యార్థులు నినాదాలు చేశారు.

ఆకాశవాణి

19–12 1972

మంగళవారం

హైదరాబాద్—ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 7.15 ఎస్. పి. శారద 7.45 సంకీర్తనం 8.20 విజయవాడవళి

మ. 11.45 పాఠశాలలకు 12.05 వాద్య సంగీతం 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 చిత్రతీనీమ 1.30 వనితావాణి

సా. 5.30 ఎస్. పి. రాము, ఎస్. పి. శారద 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.00 అనగ అనగ 7.15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.45 చిత్రతీనీమ 8.00 అమ్మాయిగారు నాటిక 8.30 విజ్ఞానతరంగిణి 8.45 లలిత సంగీతం 9.15 గీతభారతి 9.30 ఢిల్లీనుండి రిలే 10.00 మళ్లీ విందాం 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్—బి

(217.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.40 ఈశ్వర అల్లా తేరేనామ్ 7.05 లలిత సంగీతం 7.30 ఫిల్మిగానే 7.50 విద్యార్థి లోకం 8.10 హిందూస్థానీ సంగీతం 8.25 చిత్రతీనీమ 9.00 ఎస్. ఎ. మహమ్మద్‌కర్

మ. 1.45 వాద్య సంగీత 2.00 ఫిల్మిగానే 2.20 ఫిల్మిగానే

సా. 5.30 హిందూస్థానీ సంగీతం 5.45 చిత్రతీనీమ 6.10 రంగులతెర 6.40 ఫిల్మిగానే 7.02 కార్యక్రమావళి 7.50 క్రీడాలోకం 8.05 కావ్యసుధ 8.25 వాద్య సంగీతం 9.00 పైరంగ్ 9.30 వాద్య సంగీత్ 10.30 ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తిరంజని 6.40 సూక్తిముక్తావళి 6.55 ప్రబోధగీతాలు 7.15 లలిత విన్యాసం 7.30 వాద్యబృందం 7.45 సంగీత శిక్షణ 8.20 వయొలిన్

మ. 11.45 పాఠశాలలకు 12.05 వయొలిన్ 12.40 కార్మికుల కార్యక్రమం 1.10 పసిడిపంటలు 1.20 చిత్రతరంగిణి 1.30 వనితావాణి

సా. 5.30 హైదరాబాద్ వళి 6.05 ప్రాంతీయ వార్తలు 6.20 పురాణ కాలక్షేపం 6.30 కల్పలత 6.45 కబుర్లు 7.00 తనమాధురి 7.15 పంటసీమలు 7.45 యువభారతి 8.00 "అమ్మాయిగారు" 10.00 చెంబై వైద్యనాథభాగవతార్ 10.30 ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

(416.4 మీ)

ఉ. 5.55 వందేమాతరం 6.10 తిరుప్పావై, తిరువెంభావై 6.35 సంగీతామృతం 7.00 ఇన్సైపాడల్‌గళ్ 7.25 పి. బి. శ్రీనివాస్ 7.45 ఎస్. సి. సౌందరవల్లి 9.04 చిత్రతరంగం

మ. 12.04 వీణ 12.50 పి. ఎస్. శ్రీనివాసరావు 1.04 స్త్రీలకు 1.30 చిత్రతరంగం 2.10 వాద్యగోష్ఠి

ప్రత్యేక రాష్ట్రం కోరుతూ ప్రజల ఊరేగింపులు : మౌన ప్రదర్శనలు

ఏలూరులో

(స్వకీయ విశేషం)

ఏలూరు, డిసెంబరు 17 : గత 30 సంవత్సరాలలోనూ ఎన్నడు చూడని ఊరేగింపు నిన్న ఇక్కడ జరిగింది. 40 వేలమంది ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రనినాదంతో ఊరేగింపు సాగింది. సమయ్య కోసరుకంటే కార్యాలయానికి పట్టణ వీధులెంబడి ఊరేగింపుసాగింది. పట్టణంలో 144వ సెక్షను నిషేధాజ్ఞలు ఉన్నా ఊరేగింపు సాగింది.

రైతులు, విద్యార్థులు, మేధావులు వర్తకులు, పరిసరగ్రామస్థులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. జై—ఆంధ్ర, జోహార్ మ్పుల వీరులకు అన్న నినాదాలతో పట్టణం మారుమ్రోగింది. జిల్లా పరిషత్ కార్యాలయంపై ఆందోళనకారులు జై ఆంధ్రపతాకం ఆవిష్కరించారు. సాయంత్రం అయిదున్నరగంటలకు ఊరేగింపు కలెక్టర్ కార్యాలయంకు చేరింది. ఊరేగింపు కలెక్టరు, ఆర్. డి. వో. ఎస్. పి. డి. ఎస్. పి. లు తదితర అధికారులు పి. ఆర్, పి. బృందాలు అక్కడ ఉన్నాయి.

మెయిన్‌గేటుపై జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరు కార్యాలయంలో ప్రవేశించి జై ఆంధ్ర పతాకం ఆవిష్కరించడానికి ఆందోళనకారులు ప్రయత్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా తయారయింది. పతాకావిష్కరణకు ప్రయత్నించవద్దని ప్రశాంతంగా స్వనరిపరించాలని కలెక్టరు శ్రీ గోవింద రాజన్ ప్రదర్శకులను పదే పదే విజ్ఞప్తి చేశారు.

అది రాష్ట్ర అని పతాకావిష్కరణకు సమయం కాదని కూడా చెప్పారు. ఆందోళనకారులకు నచ్చచెప్పడానికి కలెక్టరు, పోలీసు అధికారులు రెండు గంటలు ప్రయత్నించారు. అయితే ఏడున్నర గంటల తరువాత కొందరు ఆందోళనకారులు చేచ్చుకుపోయి జై ఆంధ్ర పతాకం కలెక్టరు కార్యాలయంపై ఆవిష్కరించారు.

వేలాదిప్రజ జై—ఆంధ్ర నినాదంచేశారు. వెనుకప్రాంతం నుండి 19 మంది కార్యాలయం ఆవరణలోకి ప్రవేశించారని పతాకావిష్కరణకు ప్రయత్నిసు ఆరగా అరెస్టు చేయడం జరిగిందని కలెక్టరు సెల్కొన్నారు.

శ్రీ మల్లిభార్జునరావు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు నీరిపల్లి గారపాటి, వడ్లపట్ల మురళి, దేరెళ్ళ రాజా, అగ్నిహోత్రుడు మాధవరావు ప్రభృతులు ప్రసంగించారు.

ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, విద్యార్థులు, సివిల్ సర్వీసు, ఇతర్డి,బంగారు వర్తకులు, కూరగాయల వర్తకులు, పండ్ల వర్తకులు,న్యాయవాదులు,ప్రభుత్వపశువైద్యులు డాక్టర్లు, వాణిజ్య మండలిసభ్యులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నాలుగవశ్రేణి ఉద్యోగులు, హోటారు లారీసర్వీసువారు పూరేగింపులో పాల్గొన్నారు.

రేపల్లెలో పెద్ద ఊరేగింపు

రేపల్లె, డిసెంబరు 17 : రేపల్లెతాలూకా ప్రజాపరిషత్ కార్యసంఘంవారు నేటి మధ్యాహ్నం 1 గంట నుండి మోటారు సైకిళ్ళు, సైకిళ్ళు, ట్రాక్టర్లు, లారీలు, టూరిస్టు బస్సులు, పౌరవారుకైన న్యాయవాదులు, డాక్టర్లు, ఎన్.జి. వో.లు స్కీడరు గుమాస్తాల సంఘం, నాల్గవతరగతి ఉద్యోగస్తులు, పల్లపట్ల పంచాయితీ సమితి, రేపల్లె పంచాయితీ సమితి రేపల్లె మెడికల్ ఆసోసియేషన్, కూలీకారుల సంఘం, పలు ఇతర సంఘాలసభ్యులు, తాళ్లపూడి, నడింపల్లి, రాజోలు, సులెపల్లి కోనేటిపురం, పైడిమర్రు, మంత్రిపాలెం, పల్లెకోన, వెల్లటూరు, ఈదుపల్లి,దిండి, పెదర్లంక, పేటేరు, గరువుపాలెం, గంగడిపాలెం, అళ్లమూడి, సింగ్‌పాలెం, నల్లూరిపాలెం, మొదలగు అన్ని గ్రామాల సర్పంచ్‌లు రేపల్లె సమితి అధ్యక్షులు,గవర్నమెంటు జూనియర్‌కాలేజీవద్దనుండి బయలుదేరి, ఇసుకపల్లి నుండి రేపల్లెలోని గాంధి, పొట్టిశ్రీరాములు విగ్రహాల వరకు వెళ్లి ప్రధాన బాటగుండా తాలూకా ఆఫీసు వరకు వచ్చి తాసిల్దార్‌కు,ప్రభుత్వప్రధానకార్యదర్శికి,గవర్నర్‌కు పంపమని,ప్రధానపంచసూత్రపథకాన్నినిరసించి ఆంధ్రలో జరిపిన పోలీసు కాల్పులపై న్యాయ విచారణ జరపాలని, ప్రత్యేక ఆంధ్ర ఏర్పాటు కావాలని కోరుతూ మెమొరాండం సమర్పించారు. ఈ పూరేగింపు మైలు పొడవు సాగింది. ఇంతపెద్ద పూరేగింపు జరగడం రేపల్లె తాలూకాలోనే చాలా గొప్పలని, ఇంత వరకు ఎన్నడూ చూడలేదని ప్రజలు అనుకుంటున్నారు.

ఉయ్యూరులో ప్రజా ప్రదర్శన

ఉయ్యూరు, డిసెంబరు 17 : ఆంధ్ర కేంద్రకార్యాచరణసమితివిజ్ఞప్తిననుసరించి నిన్న యిక్కడ ఎన్నడూ జరిగనిస్థాయిలో మధురంగా ప్రజాప్రదర్శన జరిగింది. ఉయ్యూరు పరిసర ప్రాంతాల నుండి వేలాది ప్రజలు వచ్చి ఇందులో పాల్గొన్నారు. శ్రీయుతులు యలమంచిలి రామమోహనరావు డాక్టర్ కనకమేడల రంగారావు, వడ్లభోధనాద్రి గారావు, గోపాలకృష్ణయ్య కాటూరుసర్పంచ్ సంకా అనేక గ్రామాల సర్పంచ్‌లు ప్రదర్శనకు నాయకత్వం వహించారు.

ప్రదర్శనానంతరం ఉయ్యూరు గాంధి విగ్రహం వద్ద శ్రీ యలమంచిలి రామ్మోహనరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. రాజీనామాలిచ్చిన మంత్రులు యింకామర్కు గురించే హాట్లాడడం చిత్రంగా ఉంటని, వారు వెంటనే ప్రత్యేకాంధ్రోద్యమంలో చేరి పోవాలని పేల్కొంటూ, ప్రత్యేకాంధ్రోద్యమాన్ని ఉధృతం చేయాలంటూ శ్రీయుతులు తుమ్మలచౌదరి, కొమరగిరి కృష్ణమోహన్ రావు, చి. వెంకటేశ్వరరెడ్డి, టి. గోపీరావు పట్టణాధ్యక్షులు, డాక్టర్ రంగారావు ప్రభృతులు ప్రసంగించారు.

నరసరావుపేటలో మౌన ప్రదర్శన

నరసరావుపేట, డిసెంబరు 17 : ఆమరావతిలో కాల్పులకు నిరసనగా స్థానిక ఎస్. ఎస్. ఎస్. కాలేజి సిబ్బంది సంఘం నేడు మౌన ప్రదర్శన జరిపింది. సంఘ కార్యదర్శి శ్రీ జి. వి. గురువు నాయకత్వంలో ఈ పూరేగింపు సాగింది. సిబ్బంది, విద్యార్థులు, ఎన్. జి. వో.లు వర్తకులు, ఇతరులు నల్లబ్యాడ్జులు ధరించి పూరేగింపులో పాల్గొన్నారు.

కాల్పులలో క్షతగాత్రులయిన వారికి, వారి కుటుంబాలకు అమరావతి న్యాయవాదుల సంఘం సానుభూతిని తెలియజేసింది.

నిడమానూరులో వృద్ధ మహిళల అరెస్ట్

విజయవాడ, డిసెంబరు 17 : ఆంధ్రగౌరవ నాయకత్వాన నేడు నిడమానూరులో ప్రభుత్వ గోదాముపై జై ఆంధ్ర పతాకాన్ని ఎగుర వేసినందుకు శ్రీమతులు కొండూరు పేరాంబరమ్మ, చిగురుపాటి వెంకాయమ్మ, కానూరు వెంకటసీతమ్మ, గరికపాటి శేషమ్మ(వీరందరూ అరవై సంత్సరాలు పైబడి వయసుగలవారు) తోటకూర నాగేంద్రమ్మ, తుమ్మల మనోహరమ్మ, బాలాది చిట్టెమ్మ, శ్రీయుతులు అయినంపూడి భాస్కరరావు, అయినంపూడి వెంకటేశ్వరరావు, ఆలపాటి చంద్రశేఖరరావు మరి 15 మంది యువకులను పోలీసులు అరెస్టు చేశారు.

—:o:—

12 మంది అరెస్టు

ఉంగుటూరు వాస్తవ్యులు నేడు గన్నవరం తాలూకా కార్యాలయంపై జై ఆంధ్ర పతాకాన్ని ఆవిష్కరించటానికి ప్రయత్నంచేశారు. ఈ సందర్భంగా 12 మందిని అరెస్టు చేశారు. వీరిలో ఎనిమిదిమంది విద్యార్థులు ఉన్నారు.

అమలాపురం ప్రాంతంలో ఆందోళన తీవ్రత

అమలాపురం, డిసెంబరు 17 : ప్రధాని పంచసూత్ర పథకం పట్ల నిరసనగా సాగుతున్న ఆందోళన దృష్ట్యా ఇక్కడ జరుగవలసిన లైన్సు రీజనల్ సమావేశం వాయిదా పడిందని స్థానిక క్లబ్ కార్యదర్శి శ్రీ ఎన్. సుబ్బరాజు ఒక ప్రకటనలో పేల్కొన్నారు.

అమలాపురం పట్టణంలో రిలే నిరాహార దీక్షలు సాగుతున్నాయి. వివిధ వర్గాలవారు భారీ ఎత్తున ఈ నిరాహారదీక్షలలో పాల్గొంటున్నారు.

పూర్వ విద్యార్థులు 50 మంది, స్థానిక న్యాయవాదులు 10 మంది నేడు రిలే నిరాహార దీక్షలలో పాల్గొన్నారు.

అంతవరకు చెందిన కొత్త కాంగ్రెసు క్రియాశీలక సభ్యులు శ్రీ తోకూర రామరాజు, శ్రీ సూకల సుబ్బారావు, డాక్టరు సయ్యద్ మస్తాన్‌లు, 500ల మంది సాధారణ సభ్యులతో కలసి పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ప్రధాని పంచసూత్ర పథకంకు నిరసనగా ఈ రాజీనామాలు చేయడం జరిగింది. ప్రత్యేక రాష్ట్రం కోరుతున్నారు.

బ్లెండ్ పోలవరంలో శ్రీ సాదనాల వెంకటరత్నం ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరాహార దీక్షలు సాగిస్తున్నారు.

పల్లపుమర్రు, కాట్రేని కోన, భట్నవిల్లి, మోడికుర్రు గ్రామాలలో పంచసూత్ర పథకంకు నిరసనగా బహిరంగ సభలు జరిగాయి. రాజకీయ నాయకులు, న్యాయవాదులు ప్రసంగించారు. పన్నులు చెల్లించరాదని, లెవీధాన్యం ఇవ్వరాదని పేల్కొన్నారు. ఈ గ్రామంలో రిలే నిరాహార దీక్షలు సాగుతున్నారు.

ప్రధాని పంచసూత్ర పథకంకు సవరణలో సమైక్య రాష్ట్రం పట్ల తమ విశ్వాసాన్ని అమలాపురం సమితి, మునిసిపల్ ఎరిమెంటరీ పాఠశాలల అధ్యాపకుల ఫెడరేషన్ వారు పునరుద్ఘాటించారు. శ్రీ గన్నవరపు నరసింహమూర్తి అధ్యక్షత వహించారు.

జంటనగరాలలో ముల్కీ నిబంధనలు 1974 వరకు మాత్రమే ఉండాలని, లోగడ నుండి వర్తించరాదని, రాజధానిలో 2 : 1 నిష్పత్తిలో ఉద్యోగాలు ఉండాలని, విద్యా వైద్య సౌకర్యాలు ఆంధ్రులకు సరి సమానంగా ఉండాలని కోరారు. వెనుకబడిన ప్రాంతాలకు ఒకే బోర్డు ఉండాలన్నారు. (స్వ.వి.)

తరిగొప్పలలో ఊరేగింపు

గన్నవరం, డిశంబరు 17 : పంచసూత్ర పథకానికి నిరసనగా నేడు తరిగొప్పలలో పేర తాలాలలో భారీఎత్తున పూరేగింపు జరిగింది. తరిగొప్పల చరిత్రలో ఎన్నడు ఇంత పూరేగింపు జరుగలేదు.

స్థానిక సర్పంచ్ శ్రీ వల్లభనేని వెంకట కృష్ణారావు, పంచాయితి సభ్యుల ఆధ్వర్యాన ఈ పూరేగింపు జరిగింది. తదుపరి శ్రీ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో రేపటినుండి రిలే నిరాహారదీక్షలు ప్రారంభించుటకు తీర్మానించారు.

—:o:—

రాజమండ్రిలో టింబర్ సంఘాల ఊరేగింపు

ముఖ్యమంత్రి బొమ్మ దగ్ధం

రాజమండ్రి, డిసెంబరు 17: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కావాలని కోరుతూ మషుపురంగు జెండాలు చేత ధరించి గోదావరి టింబర్ వ్యాపారస్తుల సంఘం, మరో యితర సంఘాల సభ్యులు 400 మంది నిన్న పురవీధులలో పూరేగింపు జరిపారు.

ఊరేగింపులో ముఖ్యమంత్రి గడ్డి బొమ్మను తీసుకు వెళ్ళి ఆకరున తగుల బెట్టారు. ఆంధ్ర శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు రాజీనామాలు చేయాలని కూడ పూరేగింపులో వినాదాలు చేశారు. స్వ.వి.

ఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి కార్యాలయం

విజయవాడ, డిసెంబరు 17 : విజయవాడ గాంధినగరంలో తాజమహల్ హోటలకు ఎదురుగాగల మేడపై భాగంలో ఆంధ్రకేంద్ర కార్యాచరణ సమితి కార్యాలయాన్ని నేడు ఏర్పాటు చేశారని ఈ నెల 23న కేంద్ర కార్యాచరణ సమితి సమావేశంజరుగనుందని శ్రీ తెప్పేటి విశ్వనాథం తెలియచేశారు. అన్ని గ్రామాలలోని అన్ని ఉద్యమాల నిర్వాహకులు ఈకార్యాలయానికి అప్పటికప్పుడు సమాచారాన్ని అందజేయవలసినదిగా ఆయన కోరారు.

బసిరెడ్డి, సుబ్బారాయుడు, మునిస్వామి హెచ్చరిక

రాయలసీమ, సర్కార్ల మధ్య విభేదాలుసృష్టించేప్రయత్నాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

అనంతపురం, డిసెంబరు 17 : ప్రజలలో ఆసహనాన్ని రగిలించిన ప్రస్తుత పరిస్థితిలో సమైక్యరాష్ట్రం కొనసాగటం సాధ్యం కాదని, రాష్ట్ర విభజనే ఏకైక పరిష్కార మార్గమని మంత్రులు సర్వశ్రీ పి. బసిరెడ్డి, చల్లా సుబ్బారాయుడు, డి. మునిస్వామి ఇక్కడ ఉద్ఘాటించారు.

రాయలసీమ, సర్కార్ జిల్లాలమధ్య విభేదాలు కలగించేందుకు జరుగుతున్న ప్రయత్నాలపట్ల అప్రమత్తంగా ఉండాలని వారు ప్రజలను హెచ్చరించారు.

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఎప్పుడూ పోము అని వారు హామీ యిచ్చారు.

సాయిబాబా జూనియర్ కాలేజీఆవరణలో జరిగిన బహిరంగసభలో మంత్రులు మువ్వురికి ఘనస్వాగత మివ్వబడినది.

ఆంధ్ర హక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీ విశ్వమూర్తి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ గోపాలకృష్ణ, ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ రామమూర్తినాయుడు మంత్రులకు స్వాగతం చెప్పారు.

జిల్లాలలో పర్యటించడం ద్వారా ప్రజాభిప్రాయమునుపసదింపు చేయగలమని మంత్రుల అన్నారు.

న్యాయశాఖమంత్రి శ్రీ పి. బసిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ఎం. ఎల్. సి.లు, ఎం. పి. లు, ఎం. ఎల్. సి. లు తమతో ఏకం కావాలని, త్యాగాలకు సిద్ధంగా వుండాలని కోరారు.

హార్టికల్చరింగ్ శాఖ మంత్రి శ్రీ మునిస్వామి విచ్చిన్నకర రాజకీయవాదులు తమ స్వార్థాలకోసం రాయలసీమ, సర్కారుల మధ్య చీలిక తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని హెచ్చరించారు.

రేడియోవార్త ఖండన

శాసనమండలి సభ్యుడు శ్రీ చిదంబరరెడ్డి మాట్లాడుతూ తాము హైదరాబాద్‌లో సమావేశమైనప్పుడు సమితి అధ్యక్షులు తదితరులు ప్రధాని పంచసూత్ర పథకానికి సుముఖంగా వున్నారని ఆకాశవాణిలో ఒక వార్త తప్పుగా ప్రకటించబడినదన్నారు. ఇది చాలా తప్పుడు ప్రకటన అంటూ, అలాంటి వార్తల నిచ్చినవారిని నిందించారు.

రాయలసీమ జిల్లాలన్నీ సర్కారు జిల్లాల పక్కన వున్నాయని, ఇది ప్రజాభ్యుదయమని, శ్రీ విశ్వమూర్తి అన్నారు. ఆంధ్ర హక్కుల సంఘంకార్యకలాపాలకు ప్రచారము కొరవడినదని, కొన్ని పత్రికలు తప్పుడు వార్తలను ప్రచురిస్తున్నాయని ఆయన అన్నారు.

శ్రీ గోపాలకృష్ణ వందన సమర్పణ చేశారు.

రాజీనామాలపై వెనక్కుపోయే సమస్యే లేదు

పౌర సరఫరాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు "ఆంధ్రపత్రిక" విశేషభేటిలో జరిగిన ప్రత్యేకగోష్ఠిలో తమ సూచనలు బిల్లులో చేర్చబడితేతప్ప తమ రాజీనామాలపై వెనక్కుపోయే సమస్యేలేదని చెప్పారు.

ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నాయకత్వముగల అనుసరిస్తామని, ఆంధ్ర ప్రజలతో, వారి కోర్కెలతో ఏకీభవించి తాము వున్నామని ఆయన అన్నారు.

సమైక్య రాష్ట్రమును కోరుతున్నామని అందుకుగాను కృషిచేస్తున్నామని, ఇది సాధ్యము కానప్పుడు రాష్ట్ర విభజన తప్పదని, అదొక్కటే ప్రస్తుత సంక్షోభానికి పరిష్కారమార్గమని శ్రీ చల్లా సుబ్బారాయుడు అన్నారు.

శాసనసభ్యునిపై అఘాయిత్యం

జిల్లా పరిషత్ అధ్యక్షుని ఎన్నిక సందర్భంలో కోపోద్రిక్తులైన జనం గుంపులు గుంపులుగా జిల్లా పరిషత్ ఆవరణలోకి జొరబడి 'ముర్కీ నశించాలి' అనే నినాదాలు చేశారు.

ఇక్కడ వుండిన ఎం. పి. లు, ఎం. ఎల్. సి. లు, సమితి అధ్యక్షులు కొర్రగా ఎన్నుకోబడిన జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి. నర్సిరెడ్డి— తాము ముర్కీ నిబంధనను వ్యతిరేకిస్తున్నామని, తెలంగాణాకు అన్ని రాయితీలను రద్దుచేయు కోరుచున్నామని, విజయవాడ సమావేశానికి హాజరవుతామని వ్రాసివున్న ప్రకటనా పత్రికలపై సంతకాలు చేశారు.

దురదృష్టవశాత్తు శాసనసభ్యుడు శ్రీ పి. పి. వి. పౌరదిపై జనం చేయిచేసుకున్నారు. ఆయన భారీ చొక్కా చింపివేయబడింది. ఆయన శాసన మండలి సభ్యులు శ్రీ వాజిద్యయ్య కూడా పై ప్రకటనా పత్రముపై సంతకాలు చేశారు.

AB
ఆంధ్రా బ్యాంక్
రిజిష్టర్డు ఆఫీసు, మచిలీపట్నం.
నేడు పశ్చిమ గోదావరి జిల్లాలో మరి రెండు బ్రాంచీలు
కాల్దారి మరియు జగన్నాధపురంలలో
శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గారిచే ప్రారంభోత్సవం చేయబడును.
ఈ బ్రాంచీలు మా తణుకు బ్రాంచికి చేర్చబడినవి.
వారంలో రెండు రోజులు పనిచేయును
మరికొన్ని కొత్త బ్రాంచీలు
22-12-72 (1) ఆల్‌కాట్ గార్డెన్స్ (రాజమండ్రి)
(2) కోర్టువీధి (ఒంగోలు)
29-12-72 (3) ఆళ్లగడ్డ (కర్నూలు జిల్లా)
(4) పామర్రు (తూర్పు గోదావరి జిల్లా)

సినిమా ప్రకటనలు తప్పక చూడండి

22 కృష్ణ సమితి జయప్రద పిక్చర్స్ వారు పండంటి కాపురం

ఇల్లు-ఇల్లాలు

నేడే చూడండి! అన్నికేంద్రములలో విజయవంతంగా ప్రదర్శించబడుతున్న అనుపమ ఆధ్యాత్మిక చిత్ర విచిత్రబంధం ఈస్ట్‌మన్‌కలర్

భక్తి ముక్తి మాత్రమే కాదు! ప్రతి కుటుంబం తెలుసుకోవలసిన సూక్తులూ, హితోక్తులూకూడా గల కథ బాలభారత గాథ! తింటే గారెలు తినాలి! వింటే భారతం వినాలి! బాల భారతము చూడాలి! తనస్ మహజా పిక్చర్స్ వర్ణచిత్రం!

కాలం మారింది
తప్పక చూడండి!
"మారలేదులే యీ కాలం
మారలేదులే యీ లోకం
దీనులకు హీనులకు
తీర లేదులే యీ శోకం"
మధుర సంగీత దర్శకుడు
కె. రాజేశ్వరరావు
సుమధురగానం వినండి!!

MAPP/113A-GRSM-1-J

అతడు సర్వోత్తమాభిస్వభావి

అతడు కళంకమైన పొడుపును ఎన్నడూ విశ్వసించడు. అతడు చూచినది మంచిదిగా ఎన్నిక చేయుటలో ధీటు. అతడు దాని విలువ చెల్లిస్తాడు కాని, అప్పుడే అతని డబ్బుకు గల విలువ కన్న ఎక్కువ పొందగలుగుతాడు.



గ్వాలియర్ సూటింగ్
GWALIOR FABRICS

ఆంధ్రప్రదేశ్‌లో గుర్తింపబడిన రిటైల్ స్టోర్స్ :—
గుంటూరు : జ్యూటెక్స్, బ్రాడిపేట * హైదరాబాద్ కిషన్‌చంద్ చెల్లారామ్, అబిడ్‌రోడ్, గ్వాలియర్‌స్టోర్స్, బషీర్‌బాగ్, అక్షదీప్, 786, కోటిబస్‌స్టాండ్, * కాకినాడ: సోనా, మెయిన్‌రోడ్ * నెల్లూరు : బెల్టర్సు, గ్రాండ్‌రోడ్ రాజమండ్రి : నారాయన్స్ గ్వాలియర్‌సోరూమ్స్, మెయిన్‌రోడ్, * సికింద్రాబాద్ : జాలూరి వీరేశలింగం చెక్స్ తోలియా, జనరల్ బజార్, చెర్లాపల్లి, ఎం. జి. రోడ్, * విజయవాడ : అర్టెక్స్, జె. డి. హాస్పిటల్‌రోడ్, గవర్నర్‌పేట.
ఆంధ్రప్రదేశ్‌కు హోల్‌సేల్ డిస్ట్రిబ్యూటర్స్ : హైదరాబాద్ : కిషన్‌చంద్ చెల్లారామ్ (ఇం) ప్రైవేట్ లిమిటెడ్, అబిడ్‌రోడ్, సికింద్రాబాద్ : సుర్జా ట్రేడ్&ఫైనాన్స్ కార్పొరేషన్, గన్‌ఫౌండరీ ఆంధ్రప్రదేశ్‌కు పెర్మింగ్ యూనిట్స్ : కిషన్‌చంద్ చెల్లారామ్ (ఇం) ప్రైవేట్ లిమిటెడ్, అబిడ్‌రోడ్, హైదరాబాద్
గ్వాలియర్ రేయాన్ సిల్క్, మాను ఫ్యాచరింగ్ (వీవింగ్) కంపెనీ లిమిటెడ్, బిర్లానగర్, గ్వాలియర్